# నందలూరు ఆర్‌పిఎఫ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

నందలూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



నందలూరు మండల రైల్వేకేంద్ర పరిధిలోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్) కార్యాలయాన్ని గుంతకల్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్(డిఎస్‌సి) టి.మురళీకృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ఆస్తులను, ప్రయాణికుల భద్రతను పరిరక్షించే బాధ్యత ప్రజలందరిపై ఉందని, వారిని అదుపు చేసి ఎవరికి ఎటువంటి హాని కలగకుండా పరిరక్షించే బాధ్యత మాపై ఉందని అందులో భాగంగా ప్రతిరైల్వేస్టేషన్‌కు వెళ్లి అక్కడ ఉన్న ఆర్‌పిఎఫ్ వారికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు రైల్వే ఆస్తులను పరిరక్షించేందుకు మాతో సహకరించాలని అన్నారు. పశువులను రైల్వేట్రాక్‌లపైకి వదలరాదని, వాటి వల్ల రైలు ప్రమాదాలు సంభవించి రైల్వే నష్టం, ప్రాణనష్టం జరుగుతుందని, కనుక ఈ విషయంలో మేము ఎక్కడైతే పశువుల మందలు ఉంటాయో వారి యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. రైల్వే అనేది జాతీయ సంపద అని, మొదట ప్రయాణికులకు భద్రత లక్ష్యమన్నారు. దీనిపై అవగాహన కల్పిస్తూ ఆర్‌పిఎఫ్ విభాగంలో అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నామని డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో కడప ఆర్‌పిఎఫ్ సిఐ శ్రీనివాసులు, నందలూరు ఆర్‌పిఎఫ్ ఎస్ఐ చంద్రనాయక్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 17 ఫిబ్రవరి 2023


# వీరభద్రుని బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్.ఫిబ్రవరి16 ప్రభాతవార్త



దక్షిణ కాశీగా పేరొందిన రాయచోటి వీరభద్రుని బ్రహ్మోత్సవాలులో గురువారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటి చైర్మన్ పోలంరెడ్డి విజయ, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరధరామిరెడ్డి, ఈవో రమణారెడ్డి, ఆధ్వర్యంలో శ్రీకాంత్‌రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరభద్ర స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాంత్‌రెడ్డి స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాలతలంబ్రాలు సమర్పించారు. నందులమఠం, శశిభూషణ సిద్దాంతిగారి ఆచార్యత్వమున శ్రీకాంత్ రెడ్డిని ఆశీర్వదించారు. బ్రహ్మోత్సవాలపై ఎమ్మెల్యే ఆరాతీశారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, ఫయాజుర్‌రెహమాన్, కలెక్టర్ గిరీషా సతీమణీ స్నేహశ్రీ, డిఆర్వో సత్యనారాయణ సతీమణి నాగహరిప్రియ, డిఎస్‌పి శ్రీధర్ సతీమణ సుమలత, జిల్లాదేవాదాయ శాఖాధికారి విశ్వనాద్, హబీబుల్లాఖాన్, బేపారి మహమ్మద్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మాంసం ధరలపై నియంత్రణ కరువు?

- పొట్టేలా? గొర్రా? అని తేల్చేదెవరు?
- ఇష్టానుసారంగా అమ్మకాలు
- చనిపోయిన గొర్రెలను కోస్తున్నా చర్యలేవి?
- తనిఖీలు చేయని ఫుడ్ ఇన్‌స్పెక్టర్
- మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ కరువు



బద్వేలు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

మాంసం ధరలు ఇష్టానుసారంగా విక్రయిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. మాంసం ధరలను ఎవరు నియంత్రించాలి? ఒకవేళ పొట్టేలు గానీ, లేక గొర్రె మాంసం గానీ విక్రయిస్తుంటే వాటిని కనిపెట్టి చర్యలు తీసుకునే అధికారి ఎవరు? జిల్లాలో ఎక్కడా లేని ధరలతో బద్వేలులో విక్రయాలు జరుపుతున్నారు. కేజీ మాంసం ధర రూ.800లు పైగా విక్రయాలు జరుగుతున్నాయి. సామాన్యుడు మాంసం కొనుగోలు చేయాలంటేనే భయపడే పరిస్థితి. జిల్లాలో ఎక్కడ చూసినా 700 రూపాయలు మించకుండా మాంసం విక్రయిస్తుంటే బద్వేలులో మాత్రం ఇష్టానుసారంగా విక్రయాలు జరుపుతున్నారు. ఎటువంటి అజమాయిషీ లేకపోవడం, వాటిని నియంత్రించే అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే దీనికి ప్రధాన కారణం అని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే నాణ్యత లేని మాంసం ఎక్కువగా విక్రయిస్తున్నట్లు చాలా మంది చెబుతున్నారు. ప్రధానంగా ఒక మాంసం కొట్టే వ్యక్తి ఒక రోజు 5 పొట్టేళ్ళు కోస్తే వాటిలో 2 గొర్రెల మాంసం విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే పొట్టేళ్ళ మాటున మేక మాంసం విక్రయిస్తున్నారు. ఆదివారం వచ్చిందంటేనే మాంసంప్రియులు కొనుగోలు చేయలేక ఇబ్బంది పడుతున్నారు. ఇష్టానుసారంగా వారికి అనుకూలంగా రేట్లు పెంచి విక్రయిస్తుంటే దీనిని నియంత్రించే అధికారులెవరని అనేక మంది ప్రశ్నిస్తున్నారు. తనిఖీలు చేయవలసిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎక్కడే గానీ కనపడరు. ఇటు మున్సిపాలిటీలో పొట్టేళ్ళు, మేకలు, గొర్రెల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంటుంది. పొట్టేళ్ళు, గొర్రెలు, మేకలు ఏది కోసినా మున్సిపాలిటీకి సంబంధించిన అధికారి వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టి వాటి రకాలను తేల్చిన తరువాతే విక్రయాలు జరపవలసి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా బద్వేలులో అలాంటి నిబంధనలే లేవు. నిబంధనలు అమలు చేసే అధికారి ఎవరు? ఇక శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కేవలం వారు ఇచ్చే మామూళ్ళకే పరిమితమై పరిసరాలను తనిఖీ చేయకుండా విక్రయిస్తున్నా చూస్తుంటారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పరిశుభ్రమైన మాంసం విక్రయాలు జరపడం లేదనే ప్రచారం బద్వేలులో ముమ్మరంగా సాగుతుంది. దీని వల్ల ప్రజలపై భా రం పడుతుందని తెలిసినా కూడా మాంసంప్రియులు ఎటుతిరిగి కొం టారనే ఉద్దేశ్యంతో వారికి ఇష్టం వచ్చినట్లు రేట్లకు విక్రయిస్తున్నారు. వీటిని నియంత్రించే అధికారులు లేకపోవడం వలనే ఇష్టానుసారంగా రేట్లు పెంచుతూ పోతున్నారని పలువురు ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపాలి టీ అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టి మాంసం రేట్ల విక్రయాల పై తగు చర్యలు తీసుకోకపోతే మరింత రేట్లు పెరిగే అవకాశం లేకపోలేదని వాపోతున్నారు.

# రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

-ఈక్రాఫ్ బుకింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలి -అమూల్‌కు పాల సేకరణ పక్కాగా జరగాలి

-ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి -స్పందన అర్జీలు గడువులోగా పరిష్కరించాలి

-రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్‌రెడ్డి

రాయచోటి.ఫిబ్రవరి16 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహార్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్‌లకు, జేసిలకు సూచించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి టాప్ ఫోర్ ప్రియారిటి సర్వీస్, స్పందన, హౌసింగ్, రీ-సర్వే అగ్రికల్చర్ తదితర అంశలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జాయింట్ కలెక్టర్‌లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సర్వే టీం గ్రౌండ్‌ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ ప్రభుత్వం నియమ నిబంధనలు ప్రకారం పూర్తి చేయాలన్నారు. భూ వివాదాలను పరిష్కరించడం అన్నది సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ఆ దిశగా సమగ్ర సర్వేని నిర్దేశించుకున్న సమయంలోగా పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేలో ముఖ్యంగా జాయింట్ ఖాతా, డిస్ప్యూట్స్, ఆక్రమణలు, పొజిషన్ మార్పులలో ఇబ్బందులు, తదితర సమస్యలు ఉంటాయని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించుకోవాలన్నారు. తహశీల్దార్‌లు, ఆర్డీవోలు రీసర్వే జరుగుతున్న గ్రామాన్ని తప్పకుండా సందర్శించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే గ్రామాలలో రైతులందరికి నోటీసులు జారీ చేసి సర్వే పూర్తయిన తర్వాత తప్పకుండా రైతులతో సంతకాలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సర్వే సిబ్బంది తహశీల్దార్‌లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని నిర్దేశించిన కాల పరిమితిలోగా సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. వివాదాలు లేని భూరికార్డుల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. రీ సర్వే వల్ల ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. సర్వే పనులను అధికారులు బాధ్యతాయుతంగా తీసుకుని నిర్దేశించిన గడువులోగా రీ సర్వే పూర్తి చేయలన్నారు.రబీ ఈ క్రాఫ్ బుకింగ్ గడువ లోగా పూర్తి చేయాలన్నారు. వైఎస్సార్ యంత్ర సేవా పథకం గ్రౌండింగ్ వేగవంతం చేయాలన్నారు. చిరుదాన్యాల సాగు విస్తీర్ణం పెంచాలని, రోజువారి ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక రోగాలను అరికట్టవచ్చని చెప్పారు. పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, నాణ్యమైన పాల ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలుకు అనుబందంగా బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌లను, ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లును ఏర్పాటు చేస్తోంది. ఇళ్ల నిర్మాణాలపై పూర్తి పై అధికారులు ప్రత్యేక శ్రద్ద పెట్టి స్టేజ్ కన్వర్షన్ మీద ఫోటోస్ పెట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపద యువతలో స్వయం ఉపాధి కోసం షిప్ ఆంధ్ర మినీ షిప్ రిటైల్ ఔట్‌లెట్‌లు ప్రతి మండలంలో ఒకటి చొప్పున ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. రీ సర్వేలో ఆయా దశలలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. రబీ సీజన్ ఈక్రాఫ్ బుకింగ్, ఈకేవైసి మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబందిత అధికారులను కలెక్టర్ సూచించారు. చిరుదాన్యాల సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

# ఎస్సై ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



కడప నగరంలో ఈనెల 19న ఆదివారం నిర్వహించనున్న ఎస్సై ఉద్యోగాల ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. గురువారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్సై ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించి భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులతో దిశా నిర్దేశం చేశారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కడప నగరంలోని 11 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 9540 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. 11 కేంద్రాలను నాలుగు రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాల సమన్వయంతో సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల వద్ద తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా హాజరు కావాలన్నారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, వైవీయూ ప్రొఫెసర్ రీజియన్ కోఆర్డినేటర్ డా.రఘునాథ్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ బి.రాజా ప్రభాకర్, ఆర్ఐ సోమశేఖర్ నాయక్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఇన్విజిలేటర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో రీసర్వే, హౌసింగ్ పనులు వేగవంతం చేయాలి

వి.సి. ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి

కడప, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



జిల్లాల్లో జరుగుతున్న రీసర్వే పనులు, భూసేకరణ, హౌసింగ్ నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతి నుండి రీ సర్వే, భూసేకరణ, హౌసింగ్, వ్యవసాయ అనుబంధ శాఖలు, గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థ, ఈ- క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి కలెక్టర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు, జాయింట్ కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, సంబంధిత జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి డా. జవహర్ రెడ్డి విసి ద్వారా మాట్లాడుతూ జాతీయ రహదారులకు భూసేకరణ, గృహ నిర్మాణాలు, భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాలో చేపడుతున్న భుహక్కు భూ రక్ష రీసర్వేలో భాగంగా గ్రౌండ్ వ్యాలిడేషన్, డిఎల్ఆర్ పబ్లిష్ చేయడం హక్కు పత్రాలు అందజేయడం వంటివి ఫిబ్రవరి మాసాంతానికి సకాలంలో పూర్తి చేయాల్సి వుంటుందని అన్నారు. జాతీయ రహదారులు, ఎపిఐఐసి కోసం భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. స్పందన అర్జీలపై సకాలంలో స్పందించి అర్జీదారులకు అర్థవంతమైన పరిష్కారం చూపాలన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి రబీ వరి పంటకు ఈ క్రాపింగ్ పూర్తి చేయాలని, వరి ధాన్యం కొనుగోలుకు పౌర సరఫరాల సంస్థ సన్నద్ధం కావాలని అన్నారు. సూపర్ చెక్ ఆన్ లైన్ అందుబాటులోకి వచ్చిందని తాహసిల్దార్లు, ఆర్డీవోలు, అగ్రికల్చర్ అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగితే సహించం : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



విపక్ష నేత చంద్రబాబునాయుడు, యువ నేత నారా లోకేష్ మాట్లాడే తీరు సరైనది కాదు. మహిళా నేతలపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యానిస్తున్నారు. సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని అన్నమయ్య జిల్లా వైకాపా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి దుయ్యబట్టారు. వారిపై ప్రతి విమర్శగా దూషణలు చేయడం సంస్కారం కాదని ఓర్పు వహించామన్నారు. దీన్ని అలుసుగా తీసుకొని వైకాపా నాయకులపై వ్యక్తిగత దూషణలు చేస్తే ఇక సహించబోమని టీడీపీ నాయకులను హెచ్చరించారు. గురువారం కడప వైసీపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. టీడీపీ యువనేత నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు జనాలు రాకపోవడంతో ఫ్రెష్టేషన్‌కు గురై ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతూ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య రాజకీయంలో ఇది సరైన విధానం కాదన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి గురించి, హామీల గురించో జనాలకు వివరించాలి. అలా కాకుండా సీఎం జగన్‌పై వ్యక్తిగతంగా దూషనలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో సూచయనలు, సలహాలు ఇవ్వాల్సింది పోయి అవినీతి ఆరోపణలు చేయడం తగదన్నారు. రాయలసీమ గురించి మాట్లాడే అర్హత టీడీపీ నాయకులకు ఏమాత్రం లేదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, వైకాపా నేత కోలా కొండయ్య పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవం

బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



త్రికాలజ్ఞాని, జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో ఈ నెల 14 నుండి 16వ తారీఖు వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన నూతన జీవదారు ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 10-30 గంటల నుండి గర్త, రత్న, బీజం, దాతు, యంత్ర లోహన్య సాదులు యంత్ర జీవదారు ధ్వజ ప్రతిష్ఠాపన అష్ట బంధన, కలవాహన, కలన్యాస, కంబదేను పూజ, మహ పూర్ణాహుతి, శేష గ్రామ స్వస్తి, శాంతి మంత్ర పారాయణం, మహా సంప్రోక్షణము, శాంతి పూజ, స్వస్తి, మహ మంగల హారతి, తీర్థ ప్రసాద వినియోగంతో నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం వైభవంగా ముగిసినట్లు దేవాదాయ శాఖ సహాయ కమీషనర్, ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ ఈశ్వరీదేవి ఆలయ మఠాధిపతి శ్రీ వీర శివకుమార స్వామి దంపతులు, శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి, ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ కృష్ణ మాచారి పాల్గొన్నారు. మఠం నందు 7వ తరం 11వ పీఠాధిపతులు, పూర్వపు మఠాధిపతులైన శ్రీ వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామిచే సంకల్పించబడి జర్ణోద్ధారణ గావింపబడి బ్రహ్మంగారి భక్తులు (శాశ్వత ధ్వజస్తంభ దాతలు), కలసపాడు మండలం ఎగువ తంబళ్ళపల్లి గ్రామ వాస్తవ్యులు పడకంటి కాపులు, ముద్దినోల్ల గోత్రం గంగసాని వంశస్థులచే నూతనంగా జీవదారు ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. గురువారం పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామి మొదటి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి, వీరభద్ర స్వామి, వీరంభట్లయ్య స్వామి, దత్తాత్రేయ స్వాములు నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనడం జరిగింది.

# ప్రకృతి రమణీయం గుండాలకోన అందాలు

- అగస్త్య మునీశ్వరునిచే కొలువుదీరిన గుండాలీశ్వరుడు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం అటవీ శివారు గ్రామమైన వై.కోట నుంచి 15 కి.మీ దూరంలో కొలువు దీరిన గుండాలీశ్వరుడు ప్రతి ఏటా శివరాత్రి పర్వదినాన తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా వివిధ ప్రాంతాల్లో ఉన్న బంధువులు, భక్తులు వచ్చి శివరాత్రి నాటు గుండాళీశ్వరుని దర్శించుకొని ఆయనకు అత్యంత భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి ప్రతీక. కోరిన కోర్కెలు తీర్చే గుండాళీశ్వరుడి గుండాల కోనలో కొలువు దీరడం ఎంతో ప్రత్యేకత సంతరించుకుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. ప్రకృతి అందాల నడుమ పక్షుల స్వేచ్ఛ అరుపులు, చెట్లు గాలికి వీచే కీచే శబ్దాలు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో గుండాలకోన సోయగాలు ప్రకృతికి అద్దం పట్టేలా ఇక్కడ ఉన్న కోనలు అందులోని సెలయేరు, నీటి శబ్దాలు, ఎత్తైన కొండలు, కోనలు చూసి భక్తులు తరించిపోతారు. ఇలాంటి అందాలు ఇక్కడ ఉండడం ఎంతో అదృష్టంగా భావిస్తారు. అయితే శేషాచల అడవుల్లో కొలువుదీరిన గుండాళీశ్వరుని చరిత్ర మట్టిరాజుల కాలంలోనే కాకుండా పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు గుండాళీశ్వరుని దర్శించుకొని చిన్న తిరుమలయ్య అనే మట్లి రాజు ఇక్కడే కొలువు దీరి ఉన్నాడని భక్తుల నమ్మకం. వారికి పూజలు నిర్వహించి మహాశివరాత్రి పర్వదినాన మూడు రోజుల పాటు గుండాలకోనలోని అన్ని శాఖల అధికారులు, ఆలయ కమిటీ పెద్దలు, ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణికులకు రాకపోకలు ఏర్పాటు చేసి భోజన వసతి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం ఇక్కడ ప్రత్యేకత. ఈ గుండాలకోన అందాలు ఏర్పడడం ఒక్కో గుండాలకు ఒక్కో చరిత్ర పేరుగా చెప్పబడేవని ఇలాంటి గుండాలు ఉండడం ఎంతో అరుదని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ



దువ్వూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దువ్వూరు, చింతుంట, గుడిపాడు, కాన గూడూరు గ్రామాల్లో ఉన్న రసాయన ఎరువుల దుకాణాలను గురువారం సబ్ జైలుకు చెందిన ఏడీఏ నాగ రాజు ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించామని ఇటీవల జిల్లా లో అక్కడక్కడ యూరియా ఎరువులు కొరత రావడంతో వీటిని పరిశీలించే దుకు వచ్చినట్లు తెలిఏపారు. దుకాణాల్లోని రికార్డులు, నిల్వలు, దస్త్రాలను పరిశీ లించారు. రసాయనిక ఎరువులు చట్టప్రకారం సరైన రికార్డులు లేని 15 టన్నులు ఎరువులను అమ్మకుండా నిలుపుదల చేసి స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటికి సంబంధించిన రికార్డులు తెచ్చి సరైనవని రుజువు చేసుకుంటే వాటిని విడుదల చేస్తామని తెలిపారు. రసాయనిక ఎరువులు అమ్మే సమయంలో రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. అధిక దరలకు విక్రయించరాదన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం నిలుపుదల చేసిన 15 టన్నులను దుకాణదారులు విక్రయించరాదని ఆదేశించారు. ఆయన వెంట ఏవో అమర్ నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్జేడిపై విచారణకు ఆదేశించిన చీఫ్ ఎలక్ట్రోల్

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



మార్చి నెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చోటు చేసుకున్న కొన్ని పరిణామాలతో ఆర్జెడి ప్రతాప్ రెడ్డి పై చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ యాక్షన్ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఉపాధ్యాయ సంఘాలు ఫిర్యాదు. చేయడంతో కడప స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్జెడి ప్రతాప్ రెడ్డి పై విచారణకు ఈసీ ఆదేశాలు.టీచర్ యూనియన్స్,టీడీపీ ఎంపీ ఫిర్యాదుతో కలెక్టర్ విచారణకు ఆదేశించిన సీఈవో ముఖేష్ కుమార్ మీనా.విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కడప కలెక్టర్ కు ఆదేశాలు. అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం అధికారం అడ్డుపెట్టుకొని నాలుగు జిల్లాల్లోని ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో చీఫ్ ఎలక్ట్రోలు ఆఫీసర్ విచారణకు ఆదేశించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# అధికారపార్టీ ఎమ్మెల్యేల వత్తిడితోనే అక్రమ అరెస్టు

టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి



విలేకరులతో మట్లాడుతున్న శ్రీనివాసులరెడ్డి

ఒంటిమిట్ట, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:

ఆదికార పార్టీ ఎమ్మెల్యేల వత్తిడితోనే తమను అక్రమంగా ఆరెస్టు చేసినట్లు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఒంటిమిట్ట టిటిడి వసతి గృహం వద్ద మట్లాడుతూ రాష్ట్ర మంత్రి, కడప ఎమ్మేల్యే ఆంజాద్‌బాషా రెచ్చగొట్టె విదంగా ఆయన అనుచరులు మాట్లాడుతూ కడప నగర అభివృ ద్దిపై చర్చకు రమ్మని ఛాలెంజ్‌చేసి రెచ్చగొట్టె విదంగా మట్లాడారు. వారిపైన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నము. వాళ్ళే చర్చకు పిలిచారు. చర్చకుపోతుంటే పోలీసులను పంపి ఆరెస్టు చేసి ఒంటిమిట్ట పోలీసు స్టేషన్‌లో వుంచారు. మరి వారికి చర్చను జరిపే దైర్య ంలేదా, దమ్ములేదా, భ యమా ఎమి అభివృద్ధి చేయలేదని నిర్వేదమా. మా ఇంటికి రండి రోడ్డు పైన చ ర్చ చేస్తామని అని పిలిస్తే ఆరెస్టు చేస్తారు. కోల్పోయిన విశ్వాసాన్ని పెంచు కునేందుకు డ్రామా ఇది.కడప నగర ప్రజలను భయపెడుతున్నారు. ప్రజలు భ్రమలోలేరు. పోలీసులను అడ్డు పెడ్డుకొని ఆరెస్టు చేస్తున్నారు. వాటికి ఇక్కడ భయపడేవారు లేరు. అభివృద్ధి పైన చర్చ జరిగేందుకు సిద్ధంగా వున్నము. ప్రజలకు ఏ ప్రభుత్వంలో మేలు జరిగిందో తెలపాలి. ముఖ్యమంత్రి జగన్ చం ద్ర బాబు నాయుడును, లోకేష్‌ను ఆరెస్టు చేయించి (మిగతా IVవ పేజీలో)

# భక్తుల కోరిన కోర్కెలు తీర్చేకొంగు బంగారం మాలే పెద్దయ్య స్వామి

-ఆదివారం జాతర

చిన్నమండెం.ఫిబ్రవరి16 ప్రభాతవార్త



మండలంలోని దేవగుడిపల్లి గ్రామం కురవపల్లి సమీపంలో మాలెలో వెలసిన మాలె పెద్దయ్యస్వామి భక్తులు కోర్కెలు తీర్చె కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు. భక్తులు ఇక్కడ ఈశ్వరున్ని పెద్దయ్య స్వామిగా పిలుచుకునే పెద్దయ్యస్వామిగా ఈ గ్రామస్తులు కొలుస్తారు. ప్రతి ఏడాది శివరాత్రి నుంచి ప్రారంభమయ్యే ఈ జాతర ఉత్సవాలు మూడు రోజులు పాటు అంరంగవైభవంగా జరగనున్నాయి. గ్రామంలోని చింత మండిపల్లి వాసులు పెద్దయ్య స్వామిని ఇలవేల్పు దేవుడుగా కొలుస్తారు. వారి ఆద్వర్యంలో స్వామి ఉత్సవాలు నిర్వహిస్తారు. శనివారం దేవగుడిపల్లి కస్పాలో వెలసిన చేలగోలమ్మ దేవతను తీసుకెళ్లి గ్రామంలోని కోమటి పూల బాలివిలో శుద్ది చేసి సాయంత్రం అక్కడ నుంచి డప్పు వాయిద్యాలతో మెరవణిగా దేవరిల్లుకు తీసుకువస్తారు. అక్కడ గ్రామస్తులు ప్రతి ఒక్కరూ కొబ్బరి కాయలు కొట్టి మొక్కుకుంటారు. అదే రోజు రాత్రి గ్రామంలోని జల్లావాండ్లపల్లిలో ఉన్న దేవరెద్దు పూజారిలు డప్పు వాయిద్యాలు, బాణా సంచాల మద్య మెరవణిగా బాపూజీ నగర్ కాలనీ మీదుగా దేవగుడిపల్లిలోని దేవరిల్లు ఆలయానికి తీసుకువస్తారు. ఆ రోజు శివరాత్రి జాగారం ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆదివారం తెల్లవారిజామున దేవరెద్దును చెలగోలమ్మను కురవపల్లి మీదుగా మెరవణకు మాలెకు తీసుకెళ్తారు. అప్పటి నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయి. జాతరకు వచ్చిన భక్తులు ఇక్కడ కొబ్బరికాయలు కొట్టి భక్తితో మొక్కుకుంటారు. సంతానం కలుగని, కొత్తగా వివాహం జరిగిన వారు కోనేరులో మునిగి ఆలయం చుట్టు ప్రదక్షణలు చేసి తమ మొక్కులను తీర్చుకుంటారు. సంతానం కలుగని మహిళలు దేవరెద్దు వద్ద వరపడతారు. వారిపై నుంచి దేవరెద్దు దాటి వెళుతుంది. ఇలా వరపడిన ఎందరికో సంతానం కలగడం ఇక్కడ శతాబ్దాలుగా జరుగుతోంది. సాయంత్రం బండారు చిదిగే కార్యక్రమాన్ని భక్తులు అత్యంత ఆనందంతో వీక్షిస్తారు. దీంతో మాలెలో కార్యక్రమాలు ముగిసి ఆరోజు రాత్రి అక్కడే బసచేస్తారు. గురువారం ఉదయం అక్కడ నుంచి కురవపల్లి, దేవగుడిపల్లి, బాపూజి కాలనీమీదుగా దేవరెద్దును జల్లావాండ్లపల్లెకు మెరవణిగా తీసుకెళ్లడంతో మాలె ఉత్సవాలు ముగుస్తాయి. సోమవారం రోజు రాత్రి మాలెలో గంగదొడ్డి కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అక్కడ మాంసాహారం వడ్డిస్తారు. ఈ జాతరలో మండల వాసులేకాక రాయచోటి, గుర్రం కొండ, కలకడ, గాలివీడు, పెద్ద మండ్యం తదితర మండలాల నుంచి వేలాదిగా పాల్గొంటారు. మొక్కుబ డులు నెరవేరిన వారు ఆలయాభివృద్ధికి వివిధ రకాలుగా ఉపయోగపడుతూ భక్తులు అవసరమైన నిర్మాణాలను మాలె ప్రాంగణంలో నిర్మిస్తున్నారు. కావునా భక్తులు ఈ జాతర కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని పెద్దయ్యస్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయపూజారులు, ధర్మ కర్తలు కోరారు.

## అర్హతగల ప్రతి ఒక్కరికి రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



పులివెందుల పట్టణ పరిధిలో రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ బియ్యం అందేలా రేషన్ వాహనదారులు కృషి చేయాలని ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం పులివెందుల పట్టణంలో జరుగుతున్న ఇంటింటికీ రేషన్ పంచుతున్న ప్రభుత్వ వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వాహనం ద్వారా ప్రజలకు అందుతున్న నిత్యావసర సరుకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో సివిల్ సప్లైస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూగజీవాలపై ప్రేమ, జాలి కలిగి ఉండాలి

### వానరాలకు పండ్లు అందించిన అమ్మ డ్రైవింగ్ స్కూల్

**బద్వేలు రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



బద్వేలు ప్రాంతానికి సమీపంలో గల రాణిబావి వద్ద రోడ్డు పక్కన ఉండే వానరాలకు అమ్మ డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో అరటి పండ్లు, మంచి నీటిని అందించి వారి మానవత్వాన్ని చాటుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు కాల్వ నాగరాజ, హరీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూగజీవాలపై ప్రేమ, జాలి కలిగి ఉండాలని, ముఖ్యంగా రాబోవు వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు అవసరమైన మంచి నీరు, పండ్లు అందించి తమ మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. వాహనదారులు రహదారి పక్కన ఉండే మూగజీవాల పట్ల ప్రేమ, జాలి కలిగి ఉండాలని అన్నారు.

## రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

రేషన్ బియ్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి ఆటోసహా 400 కిలోల బియ్యం స్వాధీనం చేసుకొన్నట్లు తాలూకా ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. కర్నాటక రాష్ట్రం రాయల్‌పాడు సమీపంలోని ముదిముడుగు గ్రామానికి చెందిన రామక్రిష్ణ వ్యాపారం చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో ఆంధ్రాలో తక్కువ ధరకు రేషన్‌బియ్యం కొనుగోలు చేసి, కర్నాటకాలో అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకునేవాడు. ఈ క్రమంలో గురువారం మదనపల్లెనుంచి ఆటోలో కర్నాటకాకు రేషన్ బియ్యం తరలిస్తుండగా వాహన తనిఖీల్లో భాగంగా తాలూకా పోలీసులు వేంపల్లిక్రాస్‌లో వాహనాన్ని పట్టుకొన్నారు. అయితే బియ్యం తరలింపునకు ఎలాంటి అనుమతి లేకపోవంతో రామక్రిష్ణను అరెస్టు చేసి ఆటో సహా అందులో ఉన్న 400కిలోల బియ్యాన్ని స్వాధీనంచేసుకొన్నారు. ఈ కేసులో రామ క్రిష్ణను రిమాండ్‌కు తరలించి వాహనంతో సహా బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆర్‌టీయూ జిల్లా కమిటీ ఎన్నిక

**కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



రాయలసీమ ట్రేడ్ యూనియన్స్ (ఆర్‌టీయూ) జిల్లా మహాసభ రెండు రోజుల పాటు కడప నగరంలోని ఆర్‌టీయూ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు లింగమూర్తి, ఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు మగ్బుల్ బాషా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహాసభ పరిశీల కులుగా ఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు మగ్బుల్ బాషా వ్యవహరించారని తెలిపారు. ఈ మహాసభలో అన్ని ప్రాంతాలను కలుపుకొని నూతన ట్రేడ్ యూని యన్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని, జిల్లా అధ్యక్షులుగా సి.శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిద్దిరామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గంగన్న, ప్రసాద్, అజయ్, గోపాల్, దనుంజయ, జిల్లా కార్యదర్శిగా బాల చెన్నయ్య, రాజగోపాల్, ఖాసీం, సురేంద్ర, శంకర్‌రెడ్డి, సుబ్బయ్య, పద్మ, కమిటీ సభ్యులుగా నూరుబాషా, కొండయ్య, ఇమాం, ఖాసీం, కిట్టును ఎన్నుకున్నట్లు మగ్బుల్ బాషా తెలిపారు.

## ముగిసిన విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

**దువ్వూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**





మండల పరిధిలోని మూడిండ్ల పల్లె గ్రామంలో 5 రోజుల పాటు జరిగిన శ్రీమహాగణపతి, శ్రీసీతారాముల లక్ష్మణ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. 5 రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో వివిధ రకాల పూజలు, అభిషేకాలు, మంగళహారతి, గ్రామోత్సవం, శ్రీసీతా రాముల కల్యాణ మహోత్సవం, వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. 16వ తేదీన యంత్రాభిషేకం, విగ్రహాలకు క్షీరాభిషేకం, నవరత్న పంచలోహ విగ్రహ ప్రతిష్ట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీతారామ కల్యాణం వైభవంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన బండలాగుడు పోటీలలో కడప సమీపంలో ఉన్న కల్లూరుకు చెందిన శివకృష్ణ యాదవ్ ప్రథమ స్థానంలో నిలిచి రూ.50వేలు బహుమతి గెలుపొందాయి. మైదుకూరుకు చెందిన కుర్రా వెంకటేష్ ఎద్దులు 2వ స్థానం, పత్తూరుకు చెందిన అరవింద నాయుడు, సొమ్ము రెడ్డి ఎద్దులు 3వ స్థానం, బాలయ్యగారిపల్లె ఎద్దులు 4వ స్థానం, సుబ్బారెడ్డి ఎద్దులు 5వ స్థానం నిలిచాయి. విజేతలైన ఎద్దుల యజమానులకు నిర్వాహకులు వరసగా రూ.40 వేలు, 30వేలు, 20వేలు, రూ.10 వేలు బహుమతులు అందించారు. ఉత్సవాలకు ఎస్సై రాఘవేంద్రరెడ్డి బందోబస్తు నిర్వహించారు.

## మహా శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి : ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బద్వేలు పట్టణంలోని రూపరాంపేట శ్రీ పార్వతీ సమేత శివానంద స్వామి దేవాలయంలో ఈ నెల 18వ తారీఖు శనివారం తెల్లవారుజామున 5 గంటలకు గణపతి పూజ, కలశ పూజ, శంఖ పూజ, మహాన్యాస పారాయణం, రుద్రాభిషేకం, గోక్షీర పంచామృతాభిషేకంతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని దేవాదాయ శాఖ ఈవో, ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ మడకల రఘురామిరెడ్డి, ధర్మకర్తలు మానం శివయ్య యాదవ్, పెసల నాగరాజు, ఆదూరి రవి శంకర్ రెడ్డి, పొగడతోట పెంచలమ్మతో పాటు పలువురు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ముందస్తు ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. శనివారం ఉదయం 9 గంటల నుండి శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్రోక్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మేరా నాగన్న యాదవ్ మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రామాపురం, ఫిబ్రవరి16 ప్రభాతవార్త**



రామాపురం బి.రాచపల్లికు చెందిన మేరా నాగన్న అనారోగ్యంతో మృతి చెందారు. నాగన్న భౌతికకాయాన్ని గురువారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులును పరామర్శించారు. సర్పంచ్ అయోధ్యపురం నాగభూషణం రెడ్డి, భక్తవత్సల రెడ్డి, శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగంగమ్మ వార్షికోత్సవంలోఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

**కమలాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



కమలాపురం పట్టణం పడమటవీధి బస్టాండు ఆవరణలో వెలసిన కోట గంగమ్మ తల్లి 16వ వార్షికోత్సవానికి మహిళలు పెద్దఎత్తున హాజరై ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ముత్తైదు మహిళలకు గాజుల పంపిణీ చేశారు. వార్షికోత్సవానికి ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. ఆయన వెంట రాష్ట్ర హార్టి కల్చర్ సలహాదారు ప్రసాదరెడ్డి, చవ్వారెడ్డి, గంగా ధర్ రెడ్డి, ఉత్తమారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రేపు బడేరాత్

**కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

అల్లామ్ దాసుడైన మహా ప్రవక్త ముహమ్మద్ (స ఆ స) ను గగన తలం పైకి తన వద్దకు ఆహ్వానించి రప్పించుకున్న రాత్రిని షబ్ ఏ మెహరాజ్ అని అంటారు. అరబ్బీలో షబ్ అంటే రాత్రి మెహరాజ్ గగన తల యాత్ర అని అర్థం. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం ఏడవ నెల అయిన రజబ్ నెల 27వ తేదీ పవిత్ర రాత్రి సబ్ ఏ మెహరాజ్ గా ముస్లిం సోదరులు భావిస్తారు. ఈ పవిత్ర రాత్రి ఆంగ్ల క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 18వ తేదీ శనివారం రాత్రంతా జాగారం చేస్తారు. ఈ రాత్రిన మహమ్మద్ ప్రవక్త ద్వారా అల్లాహ్ దివి నుంచి భువికి మానవులకు బహుమానంగా ఐదు పూటలా నమాజులు బహూకరించాడని విశ్వాసం. ఈ పవిత్ర రాత్రి ముస్లిం సోదరులు రాత్రి స్నానాదులు గావించి పరిశుభ్రమైన బట్టలు ధరించి కళ్లకు సుర్మ రాసుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు, దైవ నామస్మరణ చేస్తూ జాగారం చేస్తారు.

## బిజెపి నాయకుని మాతృమూర్తికి నివాళి

**బి. కొత్తకోట ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో ఉన్న అయ్యవారిపల్లి కి చెందిన బిజెపి గిరిజన మోర్చారాష్ట్ర కార్యదర్శి కావడి రవీంద్ర మాతృమూర్తీ నారాయ ణమ్మ అనారోగ్యానికి గురై మరణించడంతో మృతదేహానికి రాష్ట్ర తెదేపా కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్ తాజ్ పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. ఆమె వెంట నివాళులర్పించిన వారిలో పట్టా చంద్రమోహన్ రెడ్డి రాజారెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు

## బావ హతమార్చిన బావమరిది

**కమలాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



కమలాపురం మండలం రామచంద్రాపురం గ్రామం పూసల వీధిలో గురువారం మృతుడు బాబు ఇంటి దగ్గర హత్య జరగగా కమలాపురం సీఐ సత్యబాబు, ఎస్సై చిన్నపెద్దయ్యలు తమ సిబ్బందితో కలిసి కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. నిందితుడు చెవిల్ల రమణయ్య రామచంద్రాపురం నివాసి. మృతుడిపై కర్రతో దాడి చేసి కొట్టడంతో మృతుడికి తల వెనక భాగంలో రక్తస్రావంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా మృతుని భార్య మామిళ్ల సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు.

## ఉత్తమ ఫలితాల కోసం కష్టపడి చదవండి

**లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



పదో తరగతి, ఇంటర్‌లో మంచి ఫలితాల కోసం విద్యార్థులు కష్టపడి చదవా లని కస్తూర్బా గురుకుల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. గురువారం స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వంటశాలను పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలని ఎస్ఓకు సూచించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో చక్రే నాయక్, చార్లెస్, పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చాందినీ బండ్లకు అనుమతి తీసుకోవాలి : సిఐ

**లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



ఈనెల 21, 22 తేదీల్లో జరగనున్న గంగమ్మ జాతరను సమిష్టి కృషితో విజయవంతం చేద్దామని సీఐ వరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో గంగమ్మ జాతర సంబంధించి ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గంగమ్మ తల్లికి మొక్కుబడి ఉన్న వారు చాందినీ బండి ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని చాందినీ బండ్లు ఎత్తు పది అడుగుల లోపే ఉండాలన్నారు. చాందినీ బండ్ల వద్ద అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు, మైకు సౌండ్ పెట్టకూడదని జాతరకు వచ్చే భక్తులు కుటుంబ సమేతంగా వారి వారి వాహనాలలో జాగ్రత్తగా మొక్కులు తీర్చుకోవాలని సూచించారు. దొంగతనాలు, మద్యం విక్రయాలు, జూదాలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించామని ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందో బస్తు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్సై వినోద్‌కుమార్, సర్పంచ్‌లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : డీజీఎం

**లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



ఎస్‌హెచ్‌జీ ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో అత్యధికంగా లోన్లు ఇవ్వడం జరుగు తోందని మహిళలు ఉపయోగించు కోవా లని స్టేట్ బ్యాంక్ డీజీఎం హేమావి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పొదుపు సంఘాల సభ్యురాలు, రైతులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీలోన్లే కాకుండా అగ్రికల్చర్ లోన్లు, ముద్ర, పాడి పరిశ్రమ వంటి లోన్లు కూడా స్టేట్ బ్యాంక్ ద్వారా తీసుకొని సదివనియోగం చేసుకోవాలన్నారు. ఎస్ఎస్‌జీ లోన్ల ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ రామకృష్ణ, చీఫ్ మేనేజర్ సురేష్, ఇన్‌ఛార్జి తహసీల్దార్ నరసింహులు, లక్కిరెడ్డిపల్లె బ్రాంచిమేనేజర్ సాయికుమార్, ఎసప్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్దురాలకు తహసీల్దార్ సాయం

**పెండ్లిమర్రి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం నంది మండలం గ్రామంలో నరసమ్మ అనే ఒక నిరుపేద రాలు నివాసం ఉంటున్న ఇల్లు అగ్నికి దగ్ధం కావడంతో పెండ్లిమఱ్ఱి తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్ రాజు మానవతా దృక్పథంతో ఆయన అక్కడకు చేరుకొని గురువారం వృద్దురాలిని పరామర్శించారు. ఈ సందర్భంగా వృద్దురాలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేశారు. వృద్దురాలికి ధైర్యం చెప్పి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తానని తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంటు విజేత ఒంటిల్లు జట్టు

**పీలేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః**



మండలంలోని కావలిపల్లె పంచాయతీ ఒంటిల్లులో నాలుగు రోజులుగా జరిగిన శ్రీరడవీర గంగమ్మ క్రికెట్ టోర్నమెంటు విజేతగా ఒంటిల్లు జట్టు నిలిచింది. ఈటోర్నమెంటులో మొత్తం 8 జట్లు పోటీ పడ్డాయి. గురువారం ఒంటిల్లు, దొడ్డివారిపల్లె జట్ల మధ్య ఫైనల్ పోటీ నిర్వహించారు. ఒంటిల్లు జట్టు విజేతగా నిలిచి ప్రథమ బహుమతి రూ.20 వేలుతో ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ద్వితీయ స్థానంలో నిలిచిన దొడ్డివారిపల్లె జట్టుకు రూ.10వేలు, నగదు బహుమతి అందజేశారు. టోర్న మెంటు నిర్వాహకులు వైసీపీ నాయకులు లోకనాథరెడ్డి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మహబాషా, మల్లికార్జున, వెంక టప్ప నాయుడు, అమరనాధనాయుడు, సయ్యద్ షావలి, రామానాయుడు, ప్రకాష్ పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిని దర్శించుకున్న మున్సిపల్ ఛైర్మెన్ కుటుంబ సభ్యులు

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



బద్వేలు మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా గురువారం బ్రహ్మంగారి మఠంలోని వీరబ్రహ్మేంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మేనేజర్ ఈశ్వరయ్యాచారితో దేవస్థాన సిబ్బంది సాదరంగా ఆహ్వానించి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, పూలమాలలతో సత్కరించి స్వామివారి చిత్రపటంతో పాటు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అక్కదేవతలకు ప్రత్యేక పూజలు

**కేవిపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్థః**



మండలంలోని గ్యారంపల్లె గ్రామం కొత్తపల్లె నందు వెలసిన అక్కదేవతలకు ఘనంగా పూజలు నిర్వహించారు. పూజారి బాలకష్ణ భక్తాదులు భజనలు, కోలా టాలు కార్యక్రమాలతో బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు అక్కదేవతలు వెలసిన ఆలయం వద్ద పండుగ పర్వదినాన జాగారంతో భజనలు చేశారు. పూజారి బాలకష్ణ 500 మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహోత్సవానికి గ్యారంపల్లె ఏపీఆర్‌జేసీ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నకేశవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె గ్రామస్తులు శివకుమార్, లోకేష్, కుమారి పాల్గొన్నారు.

## శ్రీశ్రీ విశ్వనాథ మహేశ్వరస్వామి వారికి వెండి నాగపడగల కిరీటం బహుకరణ

**కలకడ, ఫి బ్రవరి 16 ప్రభాతవార్తః**



గురువారం ఝరికోన దగ్గర శ్రీవిశ్వనాధ పరమేశ్వర ఆలయం నందు సిబ్బాల వెంకటరమణారెడ్డి కె.లోకనాధ రెడ్డి, సి.సదా శివరెడ్డి, యశోదమ్మ, నిరూపణ నాగరాణి, జ్యోతి, దివ్య ఆధ్వర్యంలో శ్రీవిశ్వనాధ మహేశ్వరస్వామి వారికి వెండినాగపడగల కిరీటంను బహుకరించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు ప్రాంతంలో తమ గ్రామంలో శ్రీమహేశ్వర స్వామి విగ్రహం స్వయం భుయామిగా ఉద్భవించిందని అన్నారు. విశ్వేశ్వరస్వామి విగ్రహాన్ని జరికోన దగ్గరున్న ఆలయంలో ప్రతిష్ట చేసి స్వామివారికి పూజలు అభిషేకాలు చేయించి వెండి నాగపడగలకు కిరీటంను చేయించి స్వామివారికి బహుకరించడం జరిగిందన్నారు. సత్యవతి, బహుదానది అనే రెండు నదులు జలాలు కలిసి ఝరికోన దారిపై వెలుతాయని ఈఝరికోనలో స్నానాలు చేసిన వారికి అడిగిన కోరికలు తీరుతాయని, చేసిన పాపాలు పోయి మంచి జీవితాలను దేవుళ్లు ప్రసాదించేస్తారని విన్నామని అన్నారు. పూజా కార్యక్రమాలలో రాంప్రసాద్ రెడ్డి మున స్వామి, దివ్య, జయమ్మ, వెంకటేశరు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

**వాల్మీకిపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః**



పట్టణంలోని నమాజు కట్ట వీధికి చెందిన ప్రవీణ్ స్థానిక సీఎస్ఆర్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాస్కెట్ బాల్ శిక్షణ పొందుతున్నాడు,. ఫిబ్ర వరి 11 నుంచి 13వ తేదీ వరకు విజయవాడలోని పీవీ సిద్దార్థ కాలేజీ ఆఫ్ ఆర్ట్సు అండ్ సైన్సులో జరిగిన రా ష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో విశేష ప్రతిభ కనపరిచన జాతీయ స్థాయి అండర్-17 బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైయ్యాడు. రాష్ట్ర బాస్కెట్ బాల్ జట్టు తరఫున ఎంపికైన ప్రవీణ్ జాతీయ స్థాయిలో సైతం రాణిస్తాని బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతల శ్రీధర్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రవీన్ ఎంపికైనట్లు కోచ్‌సాయి భార్గవ్, అంజి, సీనియర్ క్రీడాకారులు సుబ్ర మణ్యం, రవిచందర్, రెడ్డి వరప్రసాద్ హెచ్ఎం అమర్నాద్‌రెడ్డి ఉపాద్యాయులు రవీంద్రరెడ్డి, నాగరాజు, నాగేశ్వర విద్యార్థులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే క్యాన్సర్ వ్యాధి దూరం

**వాల్మీకిపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః**



క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన నివారణోపాయాలు తెలుసుకుని వ్యాధి ని దూరం చేయవచ్చునని శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యాధికారిణి జ్యోతిర్మయి అన్నారు. గురువారం స్థానిక కొత్త ఇందిరమ్మ కాలనీలో శ్రీషిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళల కసం పింకు బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్దారణ వైద్య శిబి రం నిర్వహించారు. తదుపరి రోగులకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఆఫ్ స్విమ్స్ సొసైటీ ఆధ్వర ంలో ప్రచురించిన క్యాన్సర్‌ను ఎలా ఎదుర్కోవాలి అనే పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రజలకు రోగులకు పంచిపెట్టారు. అనంతరం నిర్వహించిన వైద్యశిబిరంలో 98మందికి క్యాన్సర్ నిర్దారణ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు నిఖిత, మౌనిక, లిఖిత, సాయిగీత, పూజ, భాను, పూజిత, రాజశేఖర్, ట్రస్టు సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి : ఎంఇఒ

**కలికిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః**



10వ తరగతి చదువుతున్న విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని కలికిరి మండలం ఎంఈఓ రంగ నాథరెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న పాఠశాలలో జరిగిన పరీక్షా పర్వ 4.0 కార్యక్రమానికి ఎంఈఓ హాజరైయ్యారు. ఈకార ్యక్రమం ఎస్సీ పీసీఆర్ ఎస్సీఈఆర్‌టీ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానిక డైట్ కళాశాల అధ్యా పకులు వై.శ్రీనివాసులు హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రణాళికతో ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్దం కావాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సంతప్‌కుమార్, ఉపాధ్యా యులు ప్రకాష్, జగన్‌మోహన్‌రెడ్డి, ముబారక్, ఉష, మంగమ్మ పాల్గొన్నారు.

## టీఎం వ్యాలీ డైరెక్టర్ సేవలు అభినందనీయం

**కలికిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః**



కలికిరి-మదనపల్లె రోడ్డు మార్గంలో నిర్వహిస్తున్న టీఎం వ్యాలీ డైరెక ్టర్ కష్ణయ్య సేవలు అభినందనీయం అని కలికిరి సర్పంచి ఆర్ ప్రతాప్‌కుమార్‌రెడ్డి పంచాయతీ కార్మికులకు టీఎం వ్యాలీ డైరెక్టర్ బట్టలను వితరణ చేశారు. ఆబట్ట లను గురువారం సర్పంచి ఎస్వీ యూనివర్శిటి పాలకమండలి మాజీ సభ్యులు వేంపల్లె అబ్దుల్ కాదర్ కార్మికులకు పంపిణీ చేశారు. సర్పంచి మాట్లాడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార ్యక్రమంలో వెంకటముని, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.1 బియ్యం కోటాను విడుదల చేయాలి

**వాల్మీకిపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార ః**



రాష్ట్ర ప్రజలును సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని విధాల దగా చేస్తుందని రాష్ట్ర తెదేపా బీసీ సెల్ అధికార ప్రతినిధి వలిగట్ల వెంకటరమణ అన్నారు. రెండు మాసాలుగా కిలో రూ.1 బియ్యం కోటాను విడుదల చేయలేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిరసిస్తూ గురువారం తెదేపా నాయకులు స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసనలు వ్యక్తం చేసి అనంతరం వినతిపత్రం తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్‌కు అందజేశారు. తెదేపా నాయ కులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రతి మాసం తెల్ల కార్డు దారులకు అన్ని రకాల వస్తువులను పంపిణీ చేసే వారిని ప్రస్తుతం కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేసే వారిని ప్రస్తుతం కేవలం బియ్యం పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. తక్షణమే కనీస నిత్యావసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేయాలని వారు డిమాండు చేశారు. సంచార వాహనాల ద్వారా బియ్యం పంపిణీ సక్రమంగా జరగకపోగా ప్రజలు తీవ్ర అవస్తలు పడు తున్న నేపథ్యంలో చౌకదుకాణాల ద్వారానే బియ్యం పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, నాయకులు రాజేంద్రాచారి, చంద్రమౌళి, రమేష్, సయ్యద్ బాషా, గౌస్ పాల్గొన్నారు.

## చర్చలకు సిద్ధమంటూ టీడీపీ, వైసీపీ నాయకుల సవాళ్లు

### - ఇరుపార్టీ నేతలను అడ్డుకున్న పోలీసులు

**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



కడప నియోజకవర్గ అభివృద్ధిపై చర్చలకు సిద్ధమా అంటూ రెండు రోజులుగా టీడీపీ వైసీపీ ఇరువర్గాల సవాళ్ల నేపథ్యంలో గురువారం కడప 7 రోడ్ల కూడలి వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సాంఘిక సంక్షేమ శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో వైకాపా నాయకులు ఖదీర్ అహ్మద్, దాసరి శివ, సంపత్‌కుమార్, వినోద్, టీపీ వెంకట సుబ్బమ్మ, చైతన్య తదితరులు చేరుకున్నారు. దీంతో పోలలీసులు భారీగా మోహరించారు. జిల్లాలో 31 పోలీస్ యాక్ట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, బహిరంగ చర్చకు అనుమతి లేదంటూ వైసీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. వైసీపీ నేతలకు పోలీసులకు మధ్య చిన్న తోపులాట జరిగింది. మరో పక్క కడప ఏడురోడ్ల కూడలికి రావద్దంటూ తెదేపా శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. టీడీపీ నేతలు శ్రీనివాసులురెడ్డి, హరిప్రసాద్‌ను హౌస్‌అరెస్ట్ చేశారు. వైసీపీ నేతలతో చర్చలకు తాము సిద్ధమని టీడీపీ నాయకులు అన్నారు. కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు కడప లో నెలకొన్నాయి. తరువాత పోలీసులు రంగ ప్రవేశంతో పరిస్థితి సద్దుమణిగింది.

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

**వేంపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



వేంపల్లెలోని భవిత కేంద్రంలో చిన్నారులకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో గురువారం ఉపకరణాలు పంపిణీ చేశారు. ఎంఈవో వీరారెడ్డి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొని దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్‌ఛైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. సమగ్రశిక్ష ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేసి ఉపకరణాలు పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ యశోధ, సీఆర్పీ ప్రకాష్‌రెడ్డి, నాగరాణి, సూర్యకుమారి, కల్యాణి, సుజాత, పాల్గొన్నారు.

## రాజధాని తరలింపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి

**వేంపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



రాష్ట్ర రాధానిని అమరావతి నుండి విశాఖకు తరలించాలన్న నిర్ణయాన్ని, మూడు ముక్కలాట ఆలోచనలను ఇకనైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విరమించుకోవాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి సూచిం చారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజధాని తరలింపు నిర్ణయం రాష్ట్రంలోని ఏ ప్రాంతానికీ మంచిది కాదని, వైకాపాకు కూడా మంచిది కాదన్నారు. పండంటి కాపురానికి 12సూత్రాలన్నట్లు రాజధానిగా అమరావతిని కొనసాగించేందుకు 12 అంశాలున్నాయన్నారు.

## చదువుతో పాటు క్రీడలూ అవసరమే

**వేంపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే చదువుతో పాటు క్రీడలూ అవసరమేనని వేంపల్లె సీఐ జి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం వేంపల్లె లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో ప్రిన్సిపల్ ముబీనా ఆధ్వర్యంలో స్పోర్ట్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల వల్ల మానసిక ప్రశాంతత, శారీరక వ్యాయామం లభిస్తుందని తెలిపారు. ఉద్యోగ అవకాశాల్లో క్రీడలకు ప్రాముఖ్యత ఉందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థి, విద్యార్థినులు పిరమిడ్, ఏరోబిక్, యోగాతో అద్భుతంగా చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, కార్డియాలజిస్టు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, డైరె క్టరు అన్వర్, డాక్టర్ తాజుద్దీన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 18న కల్యాణం

**వేంపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



చక్రాయపేటలోని శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీరాచరాయల స్వామి, వీరభద్ర దేవస్థానంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, శివపార్వతులకు ఈనెల 18న కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ ఓబుళరెడ్డి, కమిటి సభ్యులు చక్రపాణిరెడ్డి, రామాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కల్యాణ వేడుకకు వచ్చే భక్తులకు మల్‌రెడ్డి మురళీధర్‌రెడ్డి, అమరావతి దంపతులు అన్నదాన కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాదుకు చెందిన శ్రీసాయి సంతోషి, సురభి నాట్య కళామండలి కళాకారులతో శ్రీసత్యహరిచంద్ర మాయాబజార్, నాటక ప్రదర్శనలు ఉంటాయన్నారు. రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏడుగుర్రాల రథంపై స్వామివారి ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఆలయానికి భక్తులు వెళ్లేందుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహకారంతో సచివాలయం వద్ద ఉన్న రోడ్డును చదును చేయించారు. దీంతో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

**పాసుపోర్టు పోయినది**

కొర్లకుంట ఓబులేసు s/o కె. వెంకటరమణ కొర్లకుంటవాండ్లపల్లి గ్రామం, పందిళ్లపల్లి (పోస్టు) లక్కిరెడ్డిపల్లె (మం), అన్నమయ్య జిల్లా. ఎపి. పాసుపోర్టు పోయినది. పాసు పోర్టు నెం ఎల్ 9555651 . దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలుపుగలరు. 8179935798

## ఎరువుల దుకాణాలు ఏడిచే తనిఖీ

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఏడి దీక్ష కుమారి గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు దుకాణాలలో జిల్లా వ్యవసాయ అధికారి ఏర్పాటు చేయబడిన ఎరువులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు ఉన్నాయోలేవా, లైసెన్స్ కలిగి ఉన్నారో లేరా, అమ్మకపు స్టాకు, కొనుగోలు స్టాకు వంటి రికార్డులను పరిశీలించారు. సక్రమంగా రికార్డులు లేని దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని, రైతులకు అమ్మిన ఎరువులు రసీదులు పొందాలన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ అధికారి నాగప్రసాద్, ఏఓ క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాటం

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



పశ్చిమబెంగాల్‌ని హోరాలో రెండవ రోజు ప్రారంభమైన అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలకు అన్నమయ్య జిల్లా నుంచి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొని హక్కులకోసం పోరాడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో రోడ్లు, ఇండ్ల స్థలాలు, ప్రాజెక్టుల కోసం భూములు లాక్కుంటున్నారని, దీనివల్ల అధికమంది పేదలు భూమి కోల్పోతున్నారని తెలిపారు. దీనిపై తాము పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దళితులకు పంచిన ఆసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కుం టోందని దీనికి వ్యతిరేకంగా పోరాడిన అనేకమందిని కేసులు పెట్టి నిర్బందం చేశారని తెలిపారు. ఇలాంటి సంఘటనలపై కార్మికులు హక్కులపై పోరాటాలు చేయాలని సూచించారు.

## మహిళలకు పోషకాహారంపై సమావేశం

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో హెల్త్ అండ్ హైజిన్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారియర్ ఆఫ్ వెల్నెస్ వారి ఆధ్వర్యంలో నీలవేణి ఇంటర్‌నేషనల్ సర్టిఫైడ్ న్యూట్రిషిన్ వారు పాల్గొన్నారు. స్త్రీలు ఆరోగ్యం పట్ల వారు ఆహారంలో తీసుకోవాల్సిన పోషకాలు, వాటి విలువలు గురించి వివరించారు. మహిళలు పని ఒత్తిళ్ళపై ఎదుర్కొంటున్న సమస్యలు వల్ల వారికి కలిగే ఇబ్బందులను ఏ విధంగా పరిష్కరించు కోవాలో వాటిపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ లింగారెడ్డి, ఎం.నాగమల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్‌బాబు పాల్గొన్నారు.

## టిటిడి అన్నదాన ట్రస్టుకు కూరగాయల వితరణ

### మండీ యజమానులను కొనియాడిన ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



తిరుమల-తిరుపతి దేవస్థానంలోని నిత్యఅన్నదాన ట్రస్టుకు 50టన్నుల కూరగాయలు వితరణగా కేజీమండీ యజమాని దాదాఫీర్ గురువారం అంద జేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్డీఓ ఎంఎస్. మురళి మాట్లాడుతూ నెల రోజుల వ్యవధిలోనే 50టన్నుల కూరగాయాలను వితరణగా ఇచ్చి, పేదల నివసించే కాలనీల్లో ఉచితంగా కూరగాయలు పంపిణీ చేసే దానగుణం కేజీమండీ యజమానులు దాదాఫీర్, ఖాజాఫీర్‌లను అభినందించారు. మదనపల్లెకు చెందిన కేజే కూరగాయల మండీ నిర్వాహకులు దాదాఫీర్, ఖాజాఫీర్‌లు 12టన్నుల కూరగాయలు, ఆకుకూరలు వితరణంగా అందజేశారన్నారు. పేదలు ఎవరైనా తమను సంప్రదిస్తే కూరగాయలు ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు మండీ యజ మానులు తెలిపారు. కార్యక్రమంలో దాదాఫీర్, ఖాజాఫీర్, ఇమోజ్‌పీర్, మస్తాన్, సయ్యద్‌ప్రసాద్, భానుమూర్తి, క్రిష్ణారెడ్డి, నారాయణస్వామి, చంద్ర, గణేష్, వెంకటరమణ, ప్రశాంత్, గంగిరెడ్డి, సుదీర్, ఆది, నరసింహులు, రాణి, రత్నమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ



మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో లబ్దిదారులకు వందశాతం పౌష్టికాహారం పంపిణీ చేయాలని ఐసిడిఎస్ ఇన్‌ఛార్జ్ పీడి ధనలక్ష్మి గురువారం తెలిపారు. ఐసిడిఎస్ కార్యాలయంలో మదనపల్లె ప్రాజెక్టుపరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా పీడి మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో అందు తున్న సేవలను ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. చిన్నారులకు ఆధార్‌సీడింగ్, 0.6నెలల చిన్నారుకలు బాలధార్ చేయించాలని, 7నెలల నుంచి ఐదేళ్ళ పిల్లలకు గ్రోత్‌మాని టర్ వివరాలను తప్పనసరిగా నెల నెలా నమోదు చేయాలన్నారు. 15ఏళ్ళనుంచి 49ఏళ్ళ వరకు మహిళలకు రక్త హీనత లేకుండా ప్రతి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య స్తితిని గమనించాలన్నారు. ఎస్‌జీడి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ సుజాత, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురి అరెస్టు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారినుంచి రూ.22,890లు నగదు స్వాధీనం చేసుకొన్నట్లు తాలూకా ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. మదనపల్లె మండలం బెంగళూరురోడ్డులోని గుట్టలో గురువారం కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తాలూకా పోలీసులు దాడులు నిర్వహించారు. ఇందులో పట్టుబడిన ఐదుగురిని అరెస్టు చేసి వారినుంచి నగదు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి

పులివెందుల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :



ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కల పెంపకం చేపట్టాలని పులివెందుల జేఎన్‌టీయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వసుంధర అన్నారు. గురువారం మండలంలోని తుమ్మలపల్లెలోని గంగమ్మ చింతల వద్ద ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ వసుంధర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర ప్రముఖమైందన్నారు. ఎండాకాలం ప్రారంభం కావడంతో నాటిన మొక్కల పెంపక సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాలను తొలగించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలోని పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటరు డాక్టర్ కె.శేష మహేశ్వరమ్మ, అధ్యాపకులు పి.మనీషా, మాధవరెడ్డి, ఆలయ ధర్మకర్తలు గంగాధర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ ఆర్.రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీఅశ్వర్థనారాయణస్వామి కళ్యాణ మహోత్సవం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మండలం దేవగుడి గ్రామంలో మాజజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం శ్రీఅర్వర్థ నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కళ్యాణానికి శ్రీశ్రీశ్రీ దివ్యజ్ఞాన నందగిరి స్వామి వారిని ఆహ్వానించడం జరిగింది. అనంతరం స్వామి వారిని చదిపిరాళ్ల నారా యణరెడ్డి, ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, శివనారాయణరెడ్డి సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, దేవగుడి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రన్నతోనే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి

జమ్మలమడుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



చంద్రన్నతోనే గిరిజన ప్రాంతాల అభివృద్ధి చెందాయని, దోచుకో.. దాచుకో అన్న చందంగా జగన్ వచ్చే ఎన్నికల్లో టీడీపీకి అన్ని వర్గాల ప్రజలతో పాటు గిరిజనుల అభివృద్ధి జరగాలన్నా చంద్రన్నతోనే సాధ్యమని ఆయనను సీఎంగా చేసేందుకు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మలదారునాయక్, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దొన్నుదొర పిలుపునిచ్చారు. గురు వారం చైతన్య సదస్సులో భాగంగా టీడీపీ అధిష్టానం ఆదేశాల మేరకు జమ్మల మడుగు నియోజకవర్గం రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఉద్యోగులు జీతాలు ఇచ్చే పరిస్థితులు కూడా లేవని అప్పుల ఊబిలో రాష్ట్రం కూరుకుపోయిందన్నారు. గిరిజనులు గిరిజన తండాలు గిరిజన విదేశీ విద్య ద్వారా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడును సీఎం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బుక్కే విజయ్‌కుమార్, హనుమంతు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

పుల్లంపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు పుల్లంపేట ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండలంలోని టి.కమ్మపల్లె గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ గురించి, పొదుపు గురించి చక్కని అవగాహన కలిగేటట్లు తెలియజెప్పారు. విద్యార్థి దశ నుండే పొదుపు అలవాటు చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని జెప్పారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా ఆసక్తికర విషయాలను, విద్యార్థులకు జీరో అకౌంట్‌ను ఓపెన్ చేయిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నీల కంఠరాజు, రామయ్య, వెంకట్, చంద్రశేఖర్, గుర్రప్ప, సుధాకర్, గ్రామస్థులు, టిడిపి నాయకులు కాకర్ల చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

## శ్రీక్రిష్ణదేవరాయుల జయంతి వేడుకలు

రామసముద్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



రామసముద్రం మండలంలోని శ్రీక్రిష్ణదేవరాయలు జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీక్రిష్ణదేవరాయుల జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీక్రిష్ణదేవరాయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ నుంచి పలు వీదుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిటిడి బోర్డు మెంబర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ టిటిడి కళ్యాణ మండపం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టిటిడి కళ్యాణ మండపాన్ని పరిశీలించి వదూవరులకు ప్రత్యేక గదులు లేవని, ఖాళీగా ఉన్న స్థలంలో అదనపు గదులు నిర్మించాలని, మరుగుదొడ్లు నిర్మాంచాలని ఆయనకు గ్రామస్థులు విన్నవించారు. దీనికి స్పందిస్తూ ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకచలపతి, మునిరత్నం, కోలా హరినాథ్‌రెడ్డి, మంజు, భాస్కర్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ఆర్టీసి ప్రత్యేక బస్సు సర్వీసులు

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

మదనపల్లె వన్‌డిపో నుంచి శివరాత్రి పండగ సందర్భంగా భక్తులకు ఈనెల 18నుంచి 19వరకు రెండు రోజులు పాటు మదనపల్లెనుంచి తంబళ్ళపల్లె కొండ కిందనుంచి కొండపైకి 20బస్సులు, మదనపల్లె నుంచి తంబళ్ళపల్లె కొండ కిందకు 15బస్సులు, తంబళ్ళపల్లె బస్టాండు మల్లయ్యకొండ కిందకు 5బస్సులు, పెద్దమండ్యం-మల్లయ్యకొండ కిందకు 2బస్సులు, బి.కొత్తకోట-మల్లయ్యకొండ కిందకు 2బస్సులు, మొలకలచెరువు-మల్లయ్యకొండ కిందకు 2బస్సులు, అంగళ్ళు- చిన్నమల్లయ్యకొండకు 8బస్సులు చొప్పున నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎంవి.రమణారెడ్డి తెలిపారు. సాధారణ చార్జీలు చెల్లించి బస్సు సర్వీసులను ప్రయాణీకులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం

### రాష్ట్ర ఉర్దూ అకాడెమీ డైరెక్టర్ అయూబ్‌హుస్సేన్

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని రాష్ట్ర ఉర్దూ అకాడెమీ డైరెక్టర్ అయూబ్‌హుస్సేన్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె పట్టణం మార్వారి వీధిలోని ఉర్దు అకాడమీ కంప్యూటర్ శిక్షణా కేంద్రం, ఉర్దూలైబ్రరీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటిపోటీ ప్రపంచంలో సమాజ మార్పులకు అనుగునంగా సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. చదువుతో పాటు కంప్యూటర్ విద్య కూడా నేర్చుకోవాలన్నారు. కంప్యూటర్ శిక్షణా తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఉర్దూ ఉన్నత పాఠశాలను సందర్శించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎల్ఐపీని ఇంప్లిమెంట్ చేయాలి

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రతి పాఠశాలలో లర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం (ఎల్ఐపీ) తప్పనిసరిగా అమలు చేయాలని అన్నమయ్య, వైఎస్ఆర్ జిల్లాల జిల్లా విద్యాశాఖాధికారులు రాఘవరెడ్డి, దేవరాజులు పేర్కొన్నారు. గురువారం కడప నగరంలోని నగరపాలక కార్యాలయంలో అన్నమయ్య, వైఎస్ఆర్ జిల్లాల ఎల్ఐపీల శిక్షణ పొందిన మండల విద్యాశాఖాధికారులు ప్రధానోపాధ్యాయులు డిస్ట్రిక్ట్ రీసోర్స్ పర్సన్లకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ప్రభుత్వ నగరపాలక ఎయిడెడ్ ఇతర ప్రభుత్వ యాజమాన్యాలలో 6, 7, 8 తరగతులకు తప్పనిసరిగా ఎల్ఐపీని ప్రతి పాఠశాలలో అమలు చేయా లని ఆదేశించారు. ఉప విద్యాశాఖాధికారులు వీటిపై సమగ్ర నివేదికను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి చేరవేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా ఉప విద్యాశాఖాధికారి వర లక్ష్మి, కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

## శెట్టిగుంటలో లేగదూడల ప్రదర్శన

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



శెట్టి గుంట పంచాయతి పరిధిలో పశువులు లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నదని, ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పశువుల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసిందని వాటిలో జిల్లాలోని రైతులందరూ సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. మొబైల్ ద్వారా పశువులకు వైద్యసేవలను, మందులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రైతు పశుసంపదను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, భూసంరక్షణ అన్ని సంఘాల్లో శ్రేష్ఠమైం దని ఆయన అన్నారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ గుణశేఖర్‌పిళ్లై, సెమన్ బ్యాంకు డిడి రమేష్, జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్రం ఎడి రాజశేఖర్, రాజంపేట డిప్యూటీ డైరెక్టర్ అబ్దుల్ ఆరిఫ్, ఎవిహెచ్ రైల్వేకోడూరు ఎడి సురేష్ రాజు, డాక్టర్లు రవీంద్రవర్మ, శివరామిరెడ్డి, శరత్, ప్రతాప్, నాగశిరీషా, పారా స్టాఫ్ గోపాల మిత్ర, ఎహెచ్ఎలు, పశుమిత్రులు పాల్గొన్నారు. అనంతరం ఏడు నెలల లేగ దూడల యజమానుల్లో ప్రథమ బహుమతి గంగురాజుపోడుకు చెందిన రామయ్య, ద్వితీయ బహుమతి శెట్టిగుంటకు చెందిన వెంకట్రామయ్యకు, శెట్టిగుంటకు చెందిన సుబ్బరాయుడుకు తృతీయ బహుమతులను అందజేశారు.

## విద్య, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే

చాపాడు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతని స్తుందని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురాం రెడ్డి పేర్కొన్నారు . గురు వారం స్థానిక మండల పరిషత్ సభా భవనం నందు మండల అధ్యక్షుడు టి లక్ష్మయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో అనేక సౌక ర్యాలతో వసతులు కల్పించడం జరుగుతుం దన్నారు. విద్యా రంగంలోఅనేక మార్పులు తీసుకురావడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన, వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని కోరారు. మండలంలోని తిప్పిరెడ్డి పల్లి గ్రామంలోఅంగన్వాడికార్యకర్తనియామకమునకు సంబంధించి ఓపెన్ యూని వర్సిటీధ్రువపత్రాల ద్వారా నియామకానికి అర్హత ఉందా అని, దానికి సంబంధిం చిన జీవో ప్రతులనుకావాలనిశాసనసభ్యులుశ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులను అడిగారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు జేస్తాది రాజీ. ఉప మండల అధ్యక్షురాలు సుందరమ్మ. ఎంపిడీవో శ్రీధర్ నాయుడు. తాసిల్దార్ సుభాని. ఈవోపీఆర్డి రాధాకృష్ణ వేణి. వ్యవసాయ అధికారిని మ్యాగీ. ఎంఈఓ రవిశంకర్. వివిధ మండల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇ-పంట నమోదు చేయించుకోవాలి

### - వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



మండల పరిధిలోని రైతులు ఇ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు రైతులందరికీ అందాలంటే ఇ-పంట నమోదు తప్పనిసరిగా ప్రతి ఒక్క రైతు చేయించుకోవాలని, ఏ పంట వేశారు, ఏ రకం వేశారు, ఎన్ని ఎకరాలు వేశారు మీ వాలంటీరు ద్వారా తెలియజేస్తే ఆ గ్రామ వ్యవసాయ అధికారి మీ రైతు భరోసా కేంద్రంలో కూడా ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇ-పంట నమోదు చేయించుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. ఇ-పంట నమోదు చేయించుకుంటే ప్రభుత్వ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్యతో పాటు పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

చాపాడు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



స్థానిక అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ఈనెల 18. 19. తేదీలలో జరిగే శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల ను తాసిల్దార్ సుభాని గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దైవదర్శనం కోసం వచ్చే భక్తులకు క్యూలైన్లతో పాటు. మంచినీటి సౌకర్యం. వాహనాల పార్కింగ్. పారిశుద్ధ్యం.విద్యుత్. వంటి మౌలిక వసతులపై ఆయా శాఖల అధికారులతో చర్చించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా తిరుణాల ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈయన వెంట ఆలయ కార్యనిర్వహణ అధికారి కే శ్రీనివాసులు. ఎస్ఐ. కేసిరాజు. ఆలయ చైర్మన్ జి టి వెంకట సుబ్బారెడ్డి. వీఆర్వో హుస్సేన్. పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్. హెల్త్ డిపార్ట్మెంట్ భాస్కర్. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన బంగారురెడ్డి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు దర్గా బజారులో జరుగుతున్న కాలువ ఆధునీకరణ పనులను గురు వారం మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పర్యవేక్షించారు ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం అదే వార్డులోని మైనారిటీ నాయకులు సత్తార్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి వెళ్లి తేనీటి విందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న బంగారు రెడ్డిని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జి హనీఫ్ ,చౌహుసేన్ , యువ నాయకులు ద్వార్శల గురునాథరెడ్డి, మైనార్టీ నాయకులు ఉస్మాన్, మున్వర్, గౌస్‌షా, భాషా ఖాన్ పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యుత్ అదాలత్ వాయిదా

మైదుకూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఫిబ్రవరి 17 శుక్రవారం జరగబోవు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక "ప్రత్యేక విద్యుత్ అదాలత్" ను కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రసల్ ఫోరం (సి.జి.ఆర్.ఎఫ్) వాయిదా వేయడం జరిగిందని మైదుకూరు డివిజన్ విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జి.వి. రామిరెడ్డి తెలిపారు.కావున మైదుకూరు, ఖాజీపేట, చాపాడు, దువ్వూరు బద్వేలు, గోపవరం, అట్లూరు, బ్రహ్మంగారిమఠం, పోరుమామిళ్ల, కలసపాడు, కాసినాయన, బి కోడూరు మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగ దారులు గుర్తించ వలసినదిగా కోరారు. తదుపరి కార్యక్రమం సంబంధించిన తేదీలను త్వరలో వెల్లడిస్తామని మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ వీ రామిరెడ్డి తెలిపారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

రామసముద్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



మండలంలోని మహాశివరాత్రికి శివా లయలు ముస్తాబయ్యాయి. స్థానిక దిగువ పేటలోని శ్రీచంద్రశేఖర్ ఆలయం, బజారు వీధిలోని వాలేశ్వరా స్వామి, మూగవాడిలోని పుండీశ్వరీ స్వామి, ఆవణి రామలింగేశ్వరాస్వామి వంటి ప్రముఖ శివాలయాల్లో విజయ్, భూపతిరాజుల ఆధ్వర్యంలో మహాశివ రాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని ముస్తాబు అవుతున్నాయి.

## చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు తప్పనిసరి. శారీరక దృఢత్వానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయి. విద్యార్థులు చదువులతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ ఎం.డేనియల్ ప్రదీప్, నాగార్జున విద్యా సంస్థల ఛైర్మన్ ఎం.శివశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కడప నగరంలోని రామరాజుపల్లెలో నాగార్జున మోడల్ స్కూల్‌లో స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని డైరెక్టర్ ఎం.శ్రీదేవి, క్రీడా పతాకాన్ని డేనియల్ ప్రదీప్‌లు ఆవిష్కరించారు. ఒలంపిక్ తరహాలో క్రీడా జ్యోతిని రిలే పద్ధతిలో వెలిగించారు. ఫార్మేషన్స్, బ్రెయిన్ అండ్ జుంబా ఎక్సర్ సైజ్లు, యోగాసనాలు, పిరమిడ్ తరహాలో విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కోలాటం, పరుగుల పందేలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.శివశంకర్‌రెడ్డి, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ డేనియల్ ప్రదీప్ మాట్లాడుతూ పిల్లలకు చదువులతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. శారీరక దృఢత్వంతోనే మానసిక స్థిరత్వం ఏర్పడుతుందన్నారు. ఆటల్లో చూపించే సమయ స్పూర్తి జీవితంలో ఎదురయ్యే సమస్యల నుంచి చాకచక్యంతో బయట పడగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం శాంతి కపోతాలను ఎగుర వేశారు. విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీదేవి, ప్రిన్సిపల్ కుళాయప్ప, వీర శివారెడ్డి, పీఈటీలు పవన్, సునీల్, గణేష్, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



అమ్మవారి కృపాకటాక్ష వీక్షణాలతో పాటుగా ఆశీస్సులు కూడా అందరికీ లభిస్తాయని శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ నిర్వాహకులు దుర్గాప్రసాద్ ఆకాం క్షించారు. గురువారం కడప మహేంద్ర ఎం ప్లస్ క్యాంపెయింగ్ లాంచింగ్ కార్య క్రమానికి ఏజీఎం రాఘవేంద్రతో కలిసి దుర్గాప్రసాద్ హాజరయ్యారు. 16 నుంచి 26 వరకు లేబర్, ల్యూబ్రికేన్స్, స్పేర్ పార్ట్స్‌పై డిస్కౌంట్ అందుబాటులో ఉన్నదని సర్వీస్ మేనేజర్ వెంకట సురేష్ పేర్కొన్నారు. అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కడప నగర వాసులను కోరారు. కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు బి.రంజిత్, మేనేజర్లు వెంకటేశ్వర్లు, షరీఫ్, భరత్, వెంకట సుబ్బయ్య, వెంకట సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నగరంలో పలు సేవా కార్యక్రమాలు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



జనవికాస్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్ఎండీ తాహిర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కడప నగరంలో పెద్దఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆ సేవా సమితి రాష్ట్ర కన్వీనర్ మన్సూర్ ఆలీఖాన్, రాష్ట్ర సలహాదారులు నూనె నాగేష్, పీవీ రమణ, డా.శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ బాషా తెలిపారు. గురువారం మారుతీనగర్‌లో ఉన్న సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మా అధ్యక్షుడు జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని స్వచ్ఛంద సంస్థలు కలిసి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన వికాస్ ప్రతినిధులు తాజుద్దీన్, డా.శ్రీనివాసులు, సీఎస్ నాసిర్ అలీ, అబ్దుల్ వాజిద్, శివ, స్ఫూర్తి ఏ హోప్ ఫౌండర్ వెంకటేష్, షేర్ హెల్త్ టీం ఫౌండర్ అలీషేర్, ఖూన్‌కా రిస్తా అధ్యక్షుడు తారీఖ్ అలీ, లక్ష్మీ నరసింహాలు పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండ సుబ్బయ్యకు సన్మానం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



నగరంలోని 15వ డివిజన్‌లోని ఫరీదానగర్ కాలనీలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మరమ్మతులు, పెయింటింగ్ చేయించినందుకు కొండ సుబ్బయ్యను టీడీపీ నగర ఉపాధ్యక్షుడు 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్యను కాలనీవాసులు, శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ కమిటీ ఆయనకు శాలువాతో సన్మానించి సత్కరించారు. సుబ్బయ్య మాట్లాడుతూ దేవుడు లేనిదే మనం ఎక్కడున్నామని ఆయనకు సేవలు చేయడం నా అదృష్టమన్నారు. నా చేతనైన సహాయం ఏదైనాను చేసే దానికి సిద్ధమేనని ఆ దేవుడి ఆశీస్సులతో పాటు మీ ఆశీస్సులు కూడా ఉండాలని కోరారు.

## అమీర్ హౌస్ అరెస్ట్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



తెదేపా నాయకులు కడప నగర ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబును పోలీసులు గురువారం హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల వైఖరి పై తన స్వగృహంలోనే నిరసన తెలిపారు.

## ప్రజలపై ధరల భారం మోపిన వైకాపా ప్రభుత్వం

బి. కొత్తకోట ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ధరలు, ఆర్టీసీ,విద్యుత్ చార్జీలు పెంచడం ద్వారా వైకాపా ప్రభుత్వం ప్రజల పై మోయలేని భారం మోపిందని తంబల్లపల్లి నియోజకవర్గ అసెంబ్లీ పోల్ కోఆర్డి నేటర్ కుడుం శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఆరోపించారు .గురువారం బి.కొత్తకోట మండలంలో తుమ్మణం గుట్ట,గొల్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు భారీగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క చాన్స్ అని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ధరలు పన్నులు విపరీతంగా పెంచి ప్రజల ఆర్థికపరిస్తిని చిన్నాభిన్నం చేస్తున్నారని విమర్శించారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధర లను , ఆర్టీసీ, విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటింటికి తిరిగి రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కర పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలోటిడిపి మండల కన్వీనర్ నారాయణ స్వామిరెడ్డి, సుకుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మస్తాన్, రియాజ్ అల్లి, ఆనంద్, రామచంద్రారెడ్డి, మస్తాన్ వల్లి, నాగరాజు, ఆయూబ్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మహమ్మద్ రఫీ

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ఏపీ కాంగ్రెస్ మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రొద్దుటూరుకి చెందిన పఠాన్ మహమ్మద్ రఫీని నియమిస్తూ ఏపీ కాంగ్రెస్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం అనంతపురం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ, రాష్ట్ర మీడియా చైర్మన్ ఎన్.తులసి రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పఠాన్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులుగా నియమించిన దాదా గాంధీకి మీడియా చైర్మన్ తులసి రెడ్డికి సహకరించిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూల నజీర్ అహ్మద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా కృషి చేస్తారని ఆయన తెలిపారు.

## మనం సేవా సంస్థ సేవలు అభినందనీయం, ఆదర్శనీయం



రాయచోటి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త

రాయచోటికి చెందిన మనం సేవా సంస్థ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. 91 లక్షల రూపాయల అంచనా వ్యయంతో బెంగళూరుకు చెందిన అపోటెక్స్ సహకారంతో యునైటెడ్ వే ఆధ్వర్యంలో రాయచోటి మనం ఎస్ఎస్‌సి 1983 సహకారంతో రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాల మౌళిక వసతులు కల్పన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన 14 తరగతుల నిర్మాణం, రెండు సైన్స్ ల్యాబ్ లు ఆర్‌వో యూనిట్, గది, మరుగుదొడ్ల నిర్మాణం, కళాశాల పెయింటింగ్, తరగతి గదులపై మోరల్ ఆర్ట్, డెస్కుల రిపేర్, పెయింటింగ్, ఫర్నీచర్, సైన్స్ పరికరాలు, బాలికలకు హైజీన్ కిట్, ఆటోమెటిక్ స్కూల్ బెల్, 55 ఎల్ఈడి టీవి పరికరాలను కళాశాలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ చదువుకున్న కళాశాలకు మౌళిక వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. రాయచోటిని విద్యా హబ్‌గా తీర్చిదిద్దుదామన్నారు. పిజి కేంద్రాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్తులో యూనివర్శిటిగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి కృషి చేసిన మనం సంస్థ వారిని శ్రీకాంత్‌రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, వైస్‌చైర్మన్ ఫయాజుర్‌రెహమాన్, మనం సేవా సంస్థ అధ్యక్షుడు ప్రకాష్‌బాబు, కార్యదర్శి జోషి, అపోటెక్స్ డైరెక్టర్ యోగాంజనేయరెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, విఆర్ విద్యాసంస్థల అధినేత విఆర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాముడు రాయచోటిలో సుడిగాలి పర్యటన



రాయచోటి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం కుల మతాలకు అతీతంగా ధనిక, పేద, తేడా లేకుండా సుడిగాలి పర్యటన చేశారు. మాధవరం పంచాయతీలో ప్రమాదంలో మరణించిన ఆదం ఖాన్ కుటుంబాన్ని గురువారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు అలాగే గాలివీడు మండలం పూలకుంట బోడిరెడ్డి గారి పల్లెకు చెందిన విలేకరి నాగేశ్వరరావు అనారోగ్యంతో గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవల విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు ఆర్థిక పరిస్థితులు అడగి తెలుసుకున్నారు అధైర్య పడవద్దని ఆరోగ్యం కుదుటపడుతుందని రాంప్రసాదరెడ్డి నాగేశ్వరరావుకు భరోసా ఇచ్చారు రాయచోటి పట్టణం నారాయణ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో వధూవరులను ఆశీర్వదించారు అలాగే పూలు కుంట బోడిగారి పల్లెకు చెందిన బొజ్జ వెంకటరామిరెడ్డి కుమారుడు సాయి రెడ్డి ఇచ్చిన తేనేటి విందు లో రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు గాలివీడు మండలంలో నూతనంగా నిర్మించిన మా గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో రాంప్రసాద్ పాల్గొన్నారు అనంతరం గాలివీడు బస్టాండ్ లో నాయనవారిపల్లె దేవా నాయుడు ఇచ్చిన తేనేటి విందులో రాంప్రసాద్ పాల్గొన్నారు రాంప్రసాద్ రెడ్డి నియోజవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ అన్ని రకాల ప్రజలను కలుపుకొని చిరునవ్వుతో పలకరిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారిని తన ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ అలాగే ఆలయాల నిర్మాణానికి తన ట్రస్ట్ ద్వారా ఆలయ కమిటీలకు కొంతమేర ఆర్థిక సాయం చేస్తూ ప్రజా సేవలో రాంప్రసాద్ రెడ్డి నిమగ్నమయ్యారు ఈ కార్యక్రమంలో రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అనుచరులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## బాధ్య విద్యాశాఖాధికారిగా గంగిరెడ్డి



నూతన ఎంఇఒను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నందలూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న డి.గంగిరెడ్డిని నందలూరు మండల బాధ్య విద్యాశాఖ అధికారిగా నియమిస్తూ పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి వై.రాఘవరెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం గంగిరెడ్డి నందలూరు బాధ్య విద్యాశాఖ అధికారిగా ఎంఇఒ కార్యాలయంలో పూర్తి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఎస్‌టియు అసోసియేట్ అధ్యక్షుడు అల్లం అశోక్‌కుమార్, ఎంఆర్‌సి సిబ్బంది రవికిరణ్, వెంకటరమణ, హరినాధ్, సిఆర్‌పి అరుణజ్యోతి తదితరులు ఎంఇఒ గంగిరెడ్డికి పట్టు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## బాలికల రక్షణ మన అందరి బాధ్యత

**కమిటి ఏర్పాటులో తహాశిల్దారు మురళీకృష్ణ**



చిట్వేలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సమాజంలో బాలికల రక్షణ మన అందరి బాధ్యత అని చిట్వేలి తహాశిల్దారు మురళీకృష్ణ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిట్వేలి మండల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఐసిడిఎస్ అధికారులు అనసూయమ్మ, నిర్మలతో కలిసి కమిటి ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలికల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి తదుపరి ఎంఇఒ, డాక్టర్, అధ్యాపక సిబ్బంది, మరో ముగ్గురు బాలికలతో కలిపి కమిటీని ఏర్పాటు చేశారు. తహాశిల్దారు మురళీకృష్ణ మాట్లాడుతూ ఆడపిల్ల బరువు కాదని బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సౌకర్యాలను ఆసరాగా తీసుకుని ప్రతి బాలిక ఉన్నత స్థాయికి ఎదగాలని హితవు పలికారు. ఎలాంటి ఇబ్బందులు కలిగిన చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని రాజేశ్వరి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకి ఆడపిల్లల పరిస్థితుల్లో మార్పులు వచ్చినప్పటికి ఇంకా అనేక సమస్యలు చుట్టుముడుతున్నాయని వాపోయారు. ప్రత్యేకించి ఆడపిల్లలు సోషల్ మీడియా ప్రభావానికి గురికాకుండా చూడాలన్నారు. ప్రభుత్వమే ఏర్పాటు చేసిన 1098, 112, 100, 108, 104 లాంటి అనేక హెల్ప్‌లైన్ నెంబర్లు బాలికల కోసం పని చేస్తున్నాయని వాటిని ఉపయోగించుకోవాలాన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-1 సూపర్‌వైజర్‌లు సుబ్బలక్ష్మి, సుధామణి, కెజిబివి అధ్యాపక సిబ్బంది లక్ష్మీ కళ్యాణి, అకౌంటెంట్ భారతి, ఎఎన్ఎం నాగలక్ష్మి, అంగన్వాడి వర్కర్‌లు సాయికుమారి, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలిన మామిడి చెట్లను పరిశీలించిన రెవెన్యూ, ఉద్యానశాఖాధికారులు



చిన్నమండెం.ఫిబ్రవరి16 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ గరుగుపల్లి గ్రామంలో ఆకతాయిల చేష్టలతో కాలిన మామిడి చెట్లను గురువారం తహాశీల్దార్ ఆదేశాలతో రెవెన్యూ, ఉద్యా నవన శాఖాధికారులు పరిశీలించారు. వీరి పరిశీలనలో పూర్తిగా 40 మామిడి చెట్లు కాలిపోగా, సగానికి పైగా పది మామిడి చెట్లు దెబ్బతిన్నట్లు గుర్తించారు. నష్టం నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని వారు తెలిపారు. దెబ్బతిన్న తోటలకు చెందిన రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శీనునాయక్, విఆర్‌డి మల్లీశ్వరి, హెచ్ఐ అధికారులు శివ, వీఆర్ఓ చిన్న, బాధిత రైతులు పాల్గొన్నారు.

## తేక్వాండోలో రాయచోటి విద్యార్థుల ప్రతిభ



రాయచోటి టౌన్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త

ఈనెల 12న తిరుపతిలో గ్రాండ్ మాస్టర్ నాగూర్ ఆధ్వర్యంలో జరిగిన ఫస్ట్ ఓపెన్ సౌత్ జోన్ తేక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో రాయచోటి జడ్ తైక్వాండో అకాడమీ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ చాటినట్లు గ్రాండ్ మాస్టర్ జాక్ తెలిపారు. ఈ సందర్భంగా జాక్ మాట్లాడుతూ తమ విద్యార్థులు సౌత్ జోన్ తేక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో నాలుగు స్వర్ణపతకాలు, నాలుగు రజతాలు, 11 కాంస్య పతకాలు సాధించారన్నారు. తమ విద్యార్థులు సౌత్ జోన్ పోటీలలో అసాధారణ ప్రతిభ చాటి రాయచోటి ఖ్యాతిని నలువైపులా విస్తరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మున్ముందు ఇదే విధంగా మరిన్ని పథకాలును తమ విద్యార్థులు సాధించేలా పట్టుదలతో కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. అనంతరం ప్రతిభ సాధించిన విద్యార్థులకు పథకాలను అందజేశారు.

## ఆధికారపార్టీ ఎమ్మెల్యేల వత్తిడితోనే ఆక్రమ ఆరెస్టు



శ్రీనివాసులరెడ్డిని పరామర్శిస్తున్న జగన్‌మెహన్‌రాజు, హరిప్రసాద్ తదితరులు

(మొదటి పేజీ తరువాయి)

రాక్షాసానందం పొందుతుంటే, మరి మంత్రి ఆంజాద్‌బాషా తమను ఆరెస్టు చేయించి సునకానందం పొందుతున్నారన్నారు. జిల్లా టిడిపి నాయకులు రాంగోపాల్‌రెడ్డి, హరిప్రసాద్, జగన్‌మెహన్‌రాజు, కల్లు గీత కార్మికుల కార్పోరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకటనరసయ్య, కడపకు చెందిననాయకుడు మురికినాటి ఆంజి, హరింద్రనాద్ రెడ్డి, పసుపులేటి వెంకటరమణ, యం. శ్రీనివాసులుతోపాటు జిల్లా, మండల నాయకులు టిటిడి వసతి సముదాయానికి వచ్చి శ్రీనివాసులరెడ్డిని పరామర్శించారు.

## రూ.5కోట్లతో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**- డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా**

**- మేడా రఘునాథ్‌రెడ్డి, మేడా మధుసూదన్‌రెడ్డిలు రూ.1.50లక్షలు విరాళం**

**ఆలయ కమిటీ అధ్యక్షుడు శేషారెడ్డి**



అయ్యప్ప ఆలయ పునర్నిర్మాణ భూమిపూజలో పాల్గొన్న మేడా రఘునాథ్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

అయ్యప్ప ఆలయ నిర్మాణం ఎంతో పుణ్యం కార్యమని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబు అన్నారు. స్థానిక మున్సిపల్ మైదానంలో అయ్యప్ప ఆలయంలో నూతనంగా శబరిమలలో ఉన్న అయ్యప్ప గుడి నమూనాతో అయ్యప్ప గుడి నిర్మాణం ఆలయ కమిటీ చేపట్టడంతో ఎంతో పుణ్యకార్యమని వారు అన్నారు. ఈ సందర్భంగా గురువారం అయ్యప్ప గుడి ఆవరణలో శంకుస్తాపన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రాంతం అయ్యప్ప భక్తులకు ప్రజలకు అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవడానికి వెళ్లే భక్తులకు పూజ చేసుకొనే వారికి విశాలమైన శబరిమలలోని అయ్యప్ప గుడి మాదిరి అయ్యప్ప గుడి నిర్మించతలచి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రూ.5కోట్లతో గుడి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఇందులో రూ.1.50 లక్షలు మేడారఘునాథ్‌రెడ్డి విరాళం ఇచ్చారు. భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడా మధుసూదన్‌రెడ్డి, మేడా రఘునాథ్‌రెడ్డి, కార్పొరేటర్లు, ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆధరణ నిరాశ్రయుల వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు



కడప లీగల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

నగరంలోని పాత రిమ్స్ ఆవరణలో గల ఆధరణ నిరాశ్రయుల వసతి గృహాన్ని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడుతూ అనాథలు, అభాగ్యులు, భిక్షాటన చేసే మహిళల కోసం, పురుషుల కోసం, రోడ్డు పక్కన బస్టాండు, రైల్వే స్టేషన్ బహిరంగ ప్రదేశాల్లో నివసిస్తున్న మహిళలు పురుషుల కోసం వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రి నిమిత్తం వైద్యం కోసం పట్టణానికి వచ్చే నిరుపేదల కోసం ఒంటరి మహిళలు, అనాథ మహిళలు, వృద్దులు తదితర అనాథలకు ప్రభుత్వం ఉచిత నిరాశ్రయుల వసతి గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉచిత న్యాయ సహాయం, న్యాయ సహాయ రక్షణ సలహా వ్యవస్థను వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ టోల్ ఫ్రీ నెంబరు 14567 పైన అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చన్నారు.

## తూతూ మంత్రంగా ఎగ్జిబిషన్ అధికారుల నిర్లక్ష్యం

**- నిధులు దుర్వినియోగం**



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

అధికారుల నిర్లక్ష్యంతో తూతూ మంత్రంగా ఎగ్జిబిషన్ నడుస్తున్నాయి. ఎగ్జిబిషన్లను ఎందుకు పెడుతున్నారో ఎవరి కోసం పెడుతున్నారు వాటి ఉద్దేశం ఏంటో అర్థం కావడం లేదు. లక్షలకు లక్షలు వెచ్చించి చేనేత జౌళీ శాఖ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కళాక్షేత్రంలో గత వారం రోజుల పాటు నడుస్తున్న ఎగ్జిబిషన్‌ను వినియోగదారులు లేక వ్యాపారం లేక వెల వెల బోతున్నాయి. జిల్లాలో రాయచోటి, ప్రొద్దుటూరు, మాధవరం, జమ్మలమడుగు తదితర ఏరియాల్లో సొసైటీలు ఉన్నప్పటికీ కేవలం ఒక ఊరు ఏరియా నుంచి సొసైటీలను పిలవడం జరిగింది. జిల్లాలో చేనేత సామాజిక వర్గం తయారు చేసిన ఉత్పత్తులను వారు అమ్ముకునేందుకు అవకాశం కల్పించి వారికి ఏదో ఉపాధి వచ్చే విధంగా అధికారులు ఏర్పాటు చేయాలి. కానీ వారికి నచ్చిన వారిని, అధికారులకు సంబంధించిన వారిని, అధికారులు వారు చెప్పు చేతుల్లో ఉన్న వారిని మాత్రమే ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇవన్నీ ఆ శాఖాధికారులకు అనుకూలంగా జరుగుతున్నాయి. ఉత్పత్తిదారుల వస్తువులు బాగా అమ్మకం జరిగేందుకు ప్రభుత్వం రిబెటు ఇచ్చేది ఇప్పుడు ఆ రిబెట్‌ను కూడా తీసేయడం జరిగింది. ఇటీవల కడప కళాక్షేత్రంలో చేసిన ఎగ్జిబిషన్‌ను నిర్వహణ ఖర్చు ఎంత అంటే రూ.6లక్షలు. అయితే కనీసం రూ.6లక్షలు వ్యాపారం జరిగిందా అంటే అంత వ్యాపారం లేదు. వ్యాపారం అనుకున్నంతగా లేకపోవడానికి కారణం రక రకాల దుసుత్తులు, వినియోగదారులకు అవసరమైన అన్ని రకాల దుస్తులు, వస్తువులు లేకపోవడం అని చెప్పవచ్చు. ఆ శాఖాధికారులు సరైన విధంగా ప్రణాళికలు రూపొందించాలని పలువురు ఆరోపిస్తున్నారు.

## ఆక్రమణలకు గురవుతున్న దివ్యాంగుల ఇంటి స్థలాలు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గత 2012 సంవత్సరంలో జిల్లాలోని అర్హులైన 275 మంది వికలాంగులకు నగర శివార్లలోని సి.కె.దిన్నె మండలం చెర్లోపల్లెలో ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు పర్సన్ విత్ డిసేబుల్డ్ ఫెడరేషన్ జిల్లా ఇన్‌ఛార్జి ఎం.వెంకట రామరాజు పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొంత మంది దివ్యాంగుల ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నారన్నారు. దీన్ని అదునుగా భావించి కొందరు ఆక్రమణదారులు జగనన్న ఇంటి పట్టాల పేరుతో దివ్యాంగుల ఖాళీ జాగాలను దౌర్జన్యంగా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏపీవీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు డి.మాతయ్య, దివ్యాంగులు ఆంజనేయులు, నాగరాజు, ఎస్.బాషా, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివినపుడే మంచి ఫలితాలు

**విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి**

**- ఎంపిఎస్ఎస్ఎస్ డైరెక్టర్ ఫాదర్ తలారి బాలరాజు**



బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

విద్యార్థులు చిన్న వయసు నుండే కష్టపడి ఇష్టంతో చదివి క్రమశిక్షణతో ఉన్నపుడే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఐర్లాండ్ దేశస్తురాలు ఆన్ క్యారెల్, ఎంపిఎస్ఎస్ఎస్ డైరెక్టర్ ఫాదర్ తలారి బాలరాజు, సెయింట్ మేరీ స్కూల్, నందిపల్లె ప్రిన్సిపాల్ సిస్టర్ పులి స్వప్న, సిస్టర్ మంజుల అన్నారు. గురువారం పట్టణంలోని మహబూబ్ నగర్ వీధిలో ఉండే రత్నం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఉదయం సరస్వతీ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విద్యార్థులకు చక్కటి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, ముఖ్యంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు రాబోవు ఎస్ఎస్‌సి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పరీక్షా సమయంలో మనో ధైర్యంగా చదువుకొని పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించినపుడే తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు తెచ్చినవారవుతారన్నారు. చదువుతో పాటు సంస్కారాలు కూడా అలవరచుకొని సమాజంలో మంచిగా మెలగాలని అనంతరం విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు విద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్లు, పండ్లతో పాటు ప్రసాదాలను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వారికి రత్నం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం సాదరంగా ఆహ్వానం పలికి విద్యార్థులకు మంచి సందేశం ఇచ్చిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అతిధులను పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, అకాడమిక్ డైరెక్టర్ తలారి వాణీ రత్నం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తలారి శ్రీనాథ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యంపై ప్రజలుకు మరింత నమ్మకం కల్పించాలి :ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి అర్బన్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న ఆధునిక వసతులతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందించి మరింత నమ్మకాన్ని కల్పించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం సాయంత్రం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ వ్యక్తి వలే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ఆసుపత్రి కమిటి ప్రధాన సభ్యులు మహమ్మద్ ఖాన్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వార్డులలో చికిత్సలు పొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్యంపై ఆరాతీశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు, చికిత్స చేయించుకుని కార్పోరేట్ ఆసుపత్రులకు మొగ్గుతున్న రోగులకు నాణ్యమైన వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా వైఎస్ జగన్‌పాలనతో అందుతుందని రుజువు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో రోజు రోజుకు ఓపి పెరుగుతోందన్నారు. దీంతో ఈ ప్రాంత వాసులకు మరింత మెరుగ్గా వైద్య సౌకర్యాలు అందుతాయన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



పీలేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః

మండలంలోని జగనన్న ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీ డీఓ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి హౌసింగ్ డీఈ గోపాల్‌నాయక్ అన్నారు. గురు వారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యా లయంలో 5 సచివాలయాల సిబ్బంది వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మూడు విడతల్లో 4,532 ఇళ్లు మంజూరు అయ్యాయని ఇప్పటి వరకు 74 ఇళ్లు ఇంకా గుణాతాలు 465 గోడలు, 283 మోల్డింగ్, 786 ఇళ్లు నిర్మాణాలు పూర్తి అయినట్లు తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలు కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమం లో సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, ఏపీఎం లక్ష్మణ్‌రెడ్డి, ఏపీఓ మహేశ్వర్ ఈఓ రెడ్డి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురు వారం కడప జిల్లా అదనపు డిఎంహెచ్ఓ ఖాదర్ వల్లీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను, రిపోర్టులను పరిశీలించారు. అనంతరం ఆయన వైద్యాధికారి డా.హనీఫ్ బాబాతో మాట్లాడుతూ గర్భవతుల, పిల్లల నమోదు వందశాతం ఉండాలని, నమోదు చేసిన గర్భవతుల పిల్లల వివరాలను, సేవలను వందశాతం ఆర్ సీ హెచ్ లో నమోదు చేయాలని సూచించారు. అన్ని కార్యక్రమాలపై చర్చించారు. క్షయ నిర్మూలన కోసం ప్రజలకు అవగాహన కల్పించాలని, లక్షణాలు ఉన్న వారికీ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందుల పంపిణీ చేయాలని కోరారు. ఎన్‌సిడీసీడీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుతం సాధించిన ప్రగతి పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. కార్యక్రమంలో క్షయ నిర్మూలన సంస్థ కోఆర్డినేటర్ శంకర్, స్టాఫ్ నర్స్ విజయమ్మ, సుబ్బమ్మ సీనియర్ అసిస్టెంట్ మధు పాల్గొన్నారు.

## స్కూలు వ్యాను ఢీకొని బాలిక మృతి



పెండ్లిమర్రి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

మండలంలోని ఎస్.రామాపురం గ్రామానికి చెందిన 2 సంవత్సరాల బాలిక స్కూలు వ్యాను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసుల కథనం మేర కు వివరాలిలా ఉన్నాయి. మండలం లోని ఎస్.రామాపురం గ్రామానికి చెందిన 2 సంవత్సరాల వయసు గల బాలిక, బాలిక తండ్రి బయట నిల్చొని తన పెద్ద కుమార్తెను స్కూలు వ్యాను ఎక్కించేందుకు నిలబడి ఉండడంతో స్కూలు వ్యాను బాలికపైకి ఎక్కించడంతో బాలిక మృతి చెందినట్లు ఏఎస్సై శ్రీనివాసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జగన్ సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలి

**-మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**



రామాపురం, ఫిబ్రవరి16 ప్రభాతవార్త

జగన్ సైకో పాలన పోయి బాబు సైకిల్ పాలన రావాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ పరిధిలోని సుగాలి బిడికి మేదరపల్లి పాత మేదరపల్లి అడపల మాల పల్లిలో గురువారం రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బుదవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్టీల్‌ప్లాంట్‌కు రాష్ట్రం విడిపోయిన తర్వాత శంకుస్థాపన చేసిన మొదటి ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనని తెలిపారు. జిల్లాలో పరిశ్రమ నెలకుంటే వేల మం దికి ఉద్యోగాలు వస్తాయని పరోక్షంగా ఎన్నో పరిశ్రమలు వస్తాయని నమ్మబలికి 3వేల మిలియన్ టన్నుల సామర్ధ్యంతో శంకుస్తాపన చేసిన మూడో కృష్ణుడని ఎద్దేవ చేశారు. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే విధంగా నమ్మబలికాడని ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 3వేల మిలియన్ మెట్రి క్ టన్నుల సామర్థ్యంతో శంకుస్థాపన చేసిన మూడో క్రిష్ణుడని ఆయన విమర్శ చేశారు. ముఖ్యమంత్రి అయితే కడప జిల్లాకు ఏమో జరిగిపోతుందనే ఉద్దేశ్యంతో ప్రజలు నమ్మి 10 ఎమ్మెల్యే స్థానాలను, రెండు ఎంపి స్థానాలను కట్టబెడితే మూడు సంవత్సరాలు గడిచినా కడప జిల్లాకు చేసింది శూన్యమన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూ ఆక్రమణలు రాష్ట్రంలో ఎక్కువయిపోతున్నాయన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ ఆక్రమణలుకు తావులేకుండా అసలైన ప్రజలను గుర్తించి వీఆర్‌వోల నుంచి అక్రమాలకు రికమెండ్ చేసిన ప్రతి ఒక్క అధికారపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామాల్లోని ప్రతి పల్లెలో రమేష్‌కుమార్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరధం పట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండలంలోని టిడిపి నాయకులు చంద్రమౌళీ, గడికోట భాస్కర్‌రెడ్డి, రామక్రిష్ణగౌడ్, చిట్టి, రెడ్డెయ్య,

## సాహసమే శ్వాసగా హర్సిలీహిల్స్‌లో స్కౌట్ విద్యార్థుల ట్రెక్కింగ్ క్యాంప్



రాయచోటి.ఫిబ్రవరి16 ప్రభాతవార్త

స్కౌట్ విద్యార్థులలో ధైర్య సాహసాలు పెంపొందించేందుకు హర్సి లీహిల్స్ లోని ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ట్రెక్కింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. ఒక రోజు పాటు నిర్వహించే ఈ ట్రెక్కింగ్ క్యాంప్‌ను గురువారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ సాహస కృత్యాలతో పాటు అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, తుఫానులు వంటి విపత్కర పరిస్థితులు నుంచి ఎలా బయటపడాలో తెలియని ప్రదేశంలో మనుగడ ఎలా సాధించాలి వంటి విషయాలను ఈ శిక్షణలో నేర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి శిక్షణ కేంద్రంలోని ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా స్కౌట్ విద్యార్థుల ప్రదర్శించిన తాడు సహాయంతో చెట్లను ఎక్కడం, గుట్లను అధిరోహించడం వంటి సాహస కృత్యాలు పలువురిని ఆకరి ్షంచాయి. ఈ కార్యక్రమంలో కొత్తకోటలోని బాయ్స్ ఉన్నత పాఠశాల, మదనపల్లిలోని జ్ఞానోదయ పాఠశాల, జిఆర్‌టి పాఠశాల విద్యార్థులతో పాటు అసిస్టెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీకర, సీనియర్ గైడ్ కేప్టెన్ శకుంతలాదేవి, డిస్టిక్ ట్రెనింగ్ కమీషనర్ భాస్కర్‌రెడ్డి, స్కౌట్ మాస్టర్ లక్ష్మీరెడ్డి, గైడ్ టీచర్ తహసీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ఉత్సవాలకు శ్రీ నాగమునేంద్రుల గుహ (బెలూం గుహ) వద్ద ఏర్పాట్లు పూర్తి



కాశినాయన, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మహా శివరాత్రి సందర్భంగా శనివారం జరగబోవు శివరాత్రి ఉత్సవాలకు మునేంద్రుల గుహ (బెలూం గుహ) మునేంద్రుల స్వామివారు, అంకాలమ్మ అమ్మ వారిని దర్శించుకునేందుకు వచ్చే వేలాది మంది భక్తులకు పోరుమామిళ్ళ, మైదుకూరు రహదారి మధ్యలో నుండి బెలూం గుహకు దారి ఏర్పాటు చేసినట్లు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అక్కడికి వెళ్ళడానికి గతంలో నడిచి మాత్రమే వెళుతుండేవారు. ఇప్పుడు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహనదారులు బెలూం గుహ దగ్గరికి చేరుకోవచ్చని అక్కడి నిర్వాహకులు తెలియజేశారు. పూర్వం నుండి మహా శివరాత్రి ఉత్సవాలకు నడుచుకుంటూ స్వామి వారి దర్శనానికి భక్తులు వేలాది మందిగా తరలి వెళ్ళేవారు. దట్టమైన అభయారణ్యంలో అత్యంత పురాతనమైన మునీశ్వరులు తపస్సు చేసిన పుణ్య స్థలం అని భక్తాదులందరూ నమ్ముతున్నారు. ఆ గుహలోని స్వామివారిని దర్శించుకొని అభిషేకాలలో పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారిని మరియు అంకాలమ్మ అమ్మ వారి కృపకు పాత్రులవుతున్నారు. అక్కడి నిర్వాహకులు మాట్లాడుతూ స్వామి వారి గుహకు వచ్చే భక్తులు ఎంతో ఇబ్బందిపడుతూ ఉండేవారని, ఇప్పుడు గతంలో మాదిరి కాకుండా కొద్దిపాటి రోడ్డు పనులు చేసి వాహనదారులకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేశామని, భక్తులకు అన్నదాన కార్యక్రమం, మంచినీటి వసతి, అక్కడికి దారి ఏర్పాట్లు చేసినట్లు ఈ సందర్భంగా బెలూం గుహ క్షేత్ర నిర్వాహకులు తెలిపారు.

## బోయనపల్లెలో హైస్కూల్ విద్యార్థి మృతికి నిర్లక్ష్యమే కారణం

**డిఇఓకు ఆర్ఎస్‌యు ఫిర్యాదు**

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

బోయనపల్లె హైస్కూల్లో చరణ్‌తేజ చెరువులో పడి చనిపోవడానికి ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణమని ఆర్ఎస్‌యు రాష్ట్ర కమిటి సభ్యుడు ప్రశాంత్ డిఇఒ రాఘవరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థి మృతికి కారకులయ్యారని డిఇఓకు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, యాజమాన్యం ఎమ్మెల్సి ఎన్నికల హడావుడిలో విద్యార్థులను పట్టించుకోకుండా గాలికొదిలేశారన్నారు. ఎన్నికల కోసం ఏదోక మీటింగ్ పెట్టుకొని విదా ్యర్థులను నిర్లక్ష ్యం చేశారని పేర్కొన్నారు. విద్యార్థి మృతిపై విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## దేవాలయాలలో రజకులకు అవకాశం కల్పించాలి



రాయచోటి టౌన్.ఫిబ్రవరి16 ప్రభాతవార్త

ప్రభుత్వం దేవాలయాలలో రజకులకు అవకాశం కల్పించాలని రజక సంఘం అద్యక్షులు టి.రమేష్ బాబు డిమాండ్ చేశారు. గురువారం రాయచోటి పట్టణంలోని రజక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 610 ఎండోమెంట్ దేవాలయాల్లో దేవుని బట్టలు ఉతికే అవకాశం రజకులుకు కల్పించాలని ఆయన కోరారు. అదే విధంగా ప్రభుత్వం ఆసుపత్రుల్లో దోబీ వృత్తిని ఇతరులకు అప్పగించడం సరికాదని మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించాలని అదే విధంగా జిల్లాను ప్రభుత్వమే యూనిట్‌గా తీసుకుని రజకులకు జీవనోపాధికి ఏర్పాటు చేసి వృత్తి నిర్వహణకు అవసరమైన యంత్ర పరికరాలను అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. మనిషి పుట్టుక నుంచి మరణం వరకు అన్ని కార్యక్రమాలల్లో రజకులు పాత్ర ఎంతో కీలకమని ప్రభుత్వ సమస్యలను గుర్తించి రజకుల న్యాయమైన డిమాండ్‌లను అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎంవి రమణ కార్యదర్శి వి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.